


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

సుల్తానాబాద్‌లో లంచం తీసుకుంటూ ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు అరెస్ట్


వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919586239



| కరీంనగర్ | సంపుటి:17 | సంచిక:72 | ఎడిటర్. బూర్ల. వెంకన్న | ఆదివారం,జూన్29,2025 | పేజీలు:12 వెల: రూ.5/- |
|---|---|---|---|---|---|


## అంతరిక్షంలో 'భారత్ మాతాకీ జై'..



### అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా

న్యూఢిల్లీ,జూన్28,(నిజం చెపుతాం) భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు.



ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో

## అనేక సంస్కరణలు

- పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి
- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు
- బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారు
- భూ సంస్కరణలతో సమానత్వానికి కృషి



హైదరాబాద్,జూన్28,(తెలంగాణ పత్రిక): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.

ఎమ్మెల్సీ కవిత పీఏకు

## సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..
- ఎస్ఐబి మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్‌లో కీలక ఆడియో
- దర్యాప్తును వేగవంతం చేసిన సిట్
- మరికొందరు బీఆర్ఎస్ నేతలకూ సమన్లు పంపినట్లు సమాచారం





స్వేచ్ఛ బలవన్మరణంపై

## పోలీసుల దర్యాప్తు

- హైదరాబాద్‌లో టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య
- సహజీవనం చేస్తున్న పూర్ణచంద్రరావుపై తండ్రి తీవ్ర ఆరోపణలు

తెలంగాణలో డీఎస్పీల

## బదిలీలు..

- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ జితేందర్
- వివిధ విభాగాలకు అధికారుల స్థానచలనం
- 44 మందికి స్థానచలనం
- సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనూ మార్పులు






రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి

## యజ్ఞం ఆగదు

కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత

- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.



వారికి రాజ్యాంగం వద్దు.

## మనుస్మృతి కావాలి

- ఆర్ఎస్ఎస్ పై రాహుల్ గాంధీ ఫైర్

- ఆర్ఎస్ఎస్ ముసుగు తొలగిపోయిందన్న రాహుల్ గాంధీ
- రాజ్యాంగ పీఠిక వివాదంపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,జూన్28,(తెలంగాణ పత్రిక) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగ పీఠికలో చేర్చిన లౌకిక, సామ్యవాద పదాలను కొనసాగించడంపై సమీక్ష జరగాలన్న ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు.ఆర్ఎస్ఎస్ ముసుగు తొలగిపోయిందని, వారికి కావలసింది మనుస్మృతి మాత్రమేనని, భారత రాజ్యాంగం కాదని రాహుల్ ధ్వజమెత్తారు. సమానత్వం, న్యాయం, లౌకికవాదం

మోడిఫైడ్ సైలెన్సర్లపై

## ఉక్కుపాదం..



తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష

## ఎన్నికలకు రంగం సిద్ధం

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నేడు నోటిఫికేషన్
- ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం
- జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక
- విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి



బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి.

చట్టపరమైన

## చర్యలకు సిద్ధం



- కొన్ని మీడియా సంస్థలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- తనపై, పార్టీపై విషం కక్కుతున్నారని తీవ్ర ఆరోపణలు
- ఎందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరిక
- వ్యక్తిత్వ హననంతో కుటుంబం, మిత్రులు ఆవేదన చెందుతున్నారని వెల్లడి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## చట్టపరమైన చర్యలకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. తనపై, తమ పార్టీ నాయకత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పదేపదే ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. “జర్నలిస్టుల ముసుగులో కొందరు దుర్మార్గులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు” అని ఆయన అన్నారు. ఇలాంటి వారి అభిప్రాయాలను, ఉనికిని తాను ఏమాత్రం ఖాతరు చేయనని ఆయన తేల్చి చెప్పారు.అయితే, ఈ నిరంతర వ్యక్తిగత దూషణల వల్ల తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మానసికంగా వేదనకు గురవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి రాతలు రాస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల వెనుక ఎవరున్నారనే విషయంపై కూడా కేటీఆర్ స్పందించారు. “ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. వారిని కూడా తగిన విధంగా ఎదుర్కొంటాను” అని ఆయన స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో భౌతిక దాడికి ఆస్కారం లేదుమహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని అన్నారు.

## వారికి రాజ్యాంగం వద్దు. మనుస్మృతి కావాలి

మొదటిపేజీ తరువాయి

గురించి చెబుతున్న రాజ్యాంగం అంటే ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు నచ్చదని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా హరించి వారిని మళ్లీ బానిసలుగా చేయాలన్నదే వారి లక్ష్యమని విమర్శించారు.రాజ్యాంగం వంటి శక్తిమంతమైన ఆయుధాన్ని వారి నుంచి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా అని, ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలని, తాము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వమని రాహుల్ స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు. ఏపీలోనూ మొదలైన ప్రక్రియఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మోడిఫైడ్ సైలెన్సర్లపై ఉక్కుపాదం..

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ నగరంలో మితిమీరిన శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ధ్వని కాలుష్యానికి కారణమవుతున్న 243 వాహనాల సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని, వాటిని రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.వివరాల్లోకి వెళితే... కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంతకాలంగా నగరంలో కొందరు యువకులు వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి, అధిక శబ్దాలతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి, మొత్తం 243 వాహనాలను గుర్తించి, వాటి సైలెన్సర్లను తొలగించినట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లన్నింటినీ రోడ్డు రోలర్ కింద వేసి పూర్తిగా ధ్వంసం చేయించారు.సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఇకపై కరీంనగర్‌లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా శుక్రవారం నుంచి నిఘాను ప్రారంభించినట్లు తెలిపారు. సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడటం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలను సీసీ కెమెరాల సహాయంతో గుర్తించి, సంబంధిత వాహనదారులకు చలాన్లు పంపిస్తామని హెచ్చరించారు.మద్యం తాగి వాహనాలు నడిపే వారిని పట్టుకుని, వారి వాహనాలను కోర్టులో డిపాజిట్ చేయాలని, వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి, సీఐలు కరీం ఉల్లఖాన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదు

మొదటిపేజీ తరువాయి

శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.ప్రపంచ నగరాలతో పోటీహైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ ప్రణాళికలు.. కాలుష్య నియంత్రణభవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజనహైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. “మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది” అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. “భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది” అని తన అనుభూతిని పంచుకున్నారు.అమెరికాకు చెందిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్‌స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

# స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి

ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ (40) ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన కుమార్తె మృతికి ఆమెతో పాటు సహజీవనం చేస్తున్న పూర్ణచంద్రరావు అనే వ్యక్తే కారణమంటూ స్వేచ్ఛ తండ్రి ఆరోపించారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మానసికంగా వేధించడం వల్లే ఆమె తీవ్ర నిర్ణయం తీసుకుందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారుపోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో స్వేచ్ఛ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఐదేళ్ల క్రితం భర్త నుంచి విడాకులు తీసుకున్న ఆమె, తన కుమార్తెతో పాటు పూర్ణచంద్రరావు అనే వ్యక్తితో కలిసి ఉంటున్నారు. “భర్తతో విడిపోయాక నా కూతురు పూర్ణచంద్రరావుతోనే ఉంటోంది. పెళ్లి చేసుకుంటానని మాటిచ్చి సహజీవనం ప్రారంభించాడు. పెళ్లి ప్రస్తావన తెచ్చినప్పుడల్లా కాలయాపన చేస్తూ వచ్చాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి” అని ఆయన పోలీసులకు వివరించారు.జూన్ 26న తన కుమార్తె ఫోన్ చేసిందని స్వేచ్ఛ తండ్రి తెలిపారు. “పూర్ణచంద్రరావుతో కలిసి ఉండలేను నాన్న, చాలా గొడవలు అవుతున్నాయి అని చెప్పి బాధపడింది. పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేయడం వల్లే నా కూతురు తీవ్ర మనస్తాపానికి గురై చనిపోయింది. అతడిని కఠినంగా శిక్షించాలి” అని ఆయన డిమాండ్ చేశారు. తండ్రి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పూర్ణచంద్రరావుపై కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు.

# ఎమ్మెల్సీ కవిత పీఏకు సిట్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా ఎమ్మెల్సీ కవిత వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తాజాగా నోటీసులు జారీ చేసింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్‌లో కవిత పీఏకు సంబంధించిన కొన్ని ఆడియో రికార్డింగులను అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలు రాబట్టేందుకు సిట్ ఆయనను విచారణకు పిలిచింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై దర్యాప్తును ముమ్మరం చేసిన సిట్ అధికారులు, ఇప్పటివరకు మొత్తం 618 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు తేల్చారు. వీరిలో ఇప్పటికే 228 మంది బాధితుల వాంగ్మూలాలను నమోదు చేశారు. పలువురు వీఐపీల నుంచి కూడా కీలక సమాచారం సేకరించినట్లు తెలిసింది. ప్రణీత్ రావును విచారించినప్పుడు లభించిన ఆధారాల మేరకు దర్యాప్తు పరిధిని మరింత విస్తరిస్తున్నారు.ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ కవిత పీఏతో పాటు మరికొందరు బీఆర్ఎస్ నేతలకు సైతం సిట్ అధికారులు నోటీసులు పంపినట్లు సమాచారం. ఈ పరిణామంతో బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సిట్ విచారణలో ఇంకా ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయి అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టారు బదిలీల్లో భాగంగా పలువురు అధికారులకు కీలక పోస్టింగులు కేటాయించారు. బదిలీ అయిన వారిలో వై. నాగేశ్వరరావును సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీగా నియమించారు. అదేవిధంగా, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా, సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి

# ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచర్ల, లింగన్నపేట గ్రామాలలోని పి హెచ్ సి లో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పై టిబి ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి టి.బి సూపర్వైజర్ (ఎస్ టిఎస్) మహిపాల్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 163 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 17 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 22 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి పంపించడం జరిగింది అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000 రూపాయల పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్,టి.బి సూపర్వైజర్ ఎస్ టీ ఎస్ మహిపాల్, టిబి నోడల్ అమరావతి,ఎంఎల్ హెచ్ పి వనజ, హేమ,భారతి, ఏన్ఎ%శీ% కవిత, భారతి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయుత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామం లో శనివారం రోజు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయం తో వారం రోజుల క్రితం సాయిగూడెం గ్రామనికి చెందిన ఆలేటి స్వరూప మరణించడం జరిగింది.వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను బొడ్డు మల్లేష్ గడిపే యాదేలి ముద్దేపాక నరేష్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నల్లబెల్లి జూన్ 28 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా నేడు ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు ప్రోసిడింగ్ పత్రలను అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**పరకాల రేవూరి ప్రకాశ్ రెడ్డి , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 తెలంగాణ పత్రిక

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందగా, శనివారం వెలిశాల గ్రామంలో నిర్వహించిన వారి సంస్మరణ సభలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# తల్లాడ ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించాలి ...



తల్లాడ,(తెలంగాణ పత్రిక)జూన్28

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రధాన ఆరోగ్య కేంద్రాన్ని భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య తల్లాడ మండల కమిటీ పరిశీలించింది ఈ సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు సిబ్బంది తీసుకునే జాగ్రత్తలు సంతృప్తి కరంగా ఉన్నాయని అన్నారు మండలంలో 42 గ్రామాలు 60 వేల మంది జనాభాతో ఉందని కానీ జనాభాకు తగిన విధంగా ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకలకు పెంచి 24 గంటలు సేవలు కొనసాగించేలా సిబ్బందిని పెంచి అన్ని రకాల టెస్టులు ఎక్సరే మిషను సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో ఆపోహాలు తొలగించి నమ్మకాన్ని పెంచి ప్రైవేట్ దోపిడీని అరికట్టి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని ఉపయోగించుకోవాలని ప్రజా ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు వినియోగించుకోవటం ద్వారా ప్రజల్లో నమ్మకాలు బలపడి వైద్య సేవలు వినియోగించుకునే అవకాశం ఉంటుందని తద్వారా ప్రైవేటు దోపిడీని అరికట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు శీలం పకీరమ్మ తమ్మిశెట్టి నాగమణి పేరసాని లత తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి జూన్ 28 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం ముదు చెక్కలపల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,మాజీ శాసనసభ్యులు కంభంపాటి లక్ష్మారెడ్డి సోదరుడు కంభంపాటి సుధాకర్ రెడ్డి ఆనారోగ్యంతో మృతిచెందగా..వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన,కుటుంబ సభ్యలను ఓదార్చిన మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, ఎంపిటిసి,మాజీ సర్పంచ్,మండల యూత్ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ,నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక: రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**ప్రభుత్వ వైద్యశాల, వైద్య కళాశాల, నర్సంపేట ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ**

వరంగల్ జిల్లా జూన్ 28 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా నర్సంపేట మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి






వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ మోహనదాస్ ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిఎమ్సి నర్సంపేట లో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎం ఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డా" లక్ష్మీనారాయణ, డా" శ్రీదేవి , పలు విభాగాల అదిపథులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అవినీతికి చిరునామా తల్లాడ తహసిల్దార్ కార్యాలయం

తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్28

తల్లాడ మండల తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది పైస ఇచ్చుకో ఫైలు పట్టుకో అనే నినాదంతో రాజ్యమేలుతున్నారు రోజు రోజుకి ప్రజలను పీడించే పిప్పు చేసే అవినీతి అధికారులు ఎక్కువవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా తహసీల్దార్ కార్యాలయం మారిందని రైతులు ఆరోపిస్తున్నారు.దళారులు పైరవీకారులు లేనిదే కార్యాలయంలో పనులు జరగవని కచ్చితంగా దళారితో వెళితే మాత్రమే పనులు జరుగుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.భూభారతి వచ్చిన తర్వాత దళారులు ఎక్కువయ్యారు.ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. కొత్త రేషన్ కార్డు .కార్డు లో కుటుంబ పేర్లు చేర్చడానికి.కొందరు ఏ పని కావాలన్నా పైరవీకారులు చెప్పాలి. అధికారులకు ముడుపులు అందజేస్తే ఏ పని అయినా



సాధ్యం అనే సలహాలు పనులు జరుగుతున్నాయి.పైసా లేనిదే పని కాదు చిన్న స్థాయి ఉద్యోగి నుంచి అధికారికి ముడుపులు చెల్లించాల్సిందే.రెవెన్యూ కార్యాలయం లో ఎవరికీ వారే యమునా తీరమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు, ఏ అధికారికైనా ఒక్క పైసా కూడా లంచం ఇవ్వొద్దని ఉన్నతాధికారులు చెబుతున్నా మండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల నమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు పని తీరు మాత్రం మారటం లేదు ఫలానా ధ్రువ పత్రాలను పలానా గడువు లోగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించిది. కానీ అధికారులు మాత్రం డబ్బు కోసం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారు. ఆన్లైన్ లో అర్జీ చేసుకున్న తర్వాత ధ్రువ పత్రాల కోసం నెలల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయడమే జరుగుతుంది. రైతులు భూమి గురించి అర్జీ చెసుకున్నాక రిజిస్ట్రేషన్ చేయవలసింది పోయి వివిధ రకాల కారణలు చెబుతూ పట్టాలు చేయడం లేదు.రైతులు తహశీల్దార్ కి ఆ భూముల ను ఆన్లైన్లో మార్పిడి చేయాలని అర్జీ పెట్టుకున్న మూడు నాలుగు నెలలు అయినా చేయడం లేదు డబ్బులు ఇస్తేనే రైతుల పేరు మీద మార్పిడి చేస్తున్నారని ఆరోపణలు విని పిస్తున్నాయి. లంచం ఇచ్చిన అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తున్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**వంట మనుషులు, మధ్యాహ్న భోజన ఇంచార్జి టీచర్ పై బీర్ల అయిలయ్య ఫైర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు శనివారం రోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పాఠశాలల్లో తనిఖీ చేస్తున్న సందర్భంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో వండిన కూర బాగోలేదని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి తెలుపగా వంట మనుషలను మందలించారు.ఈ సందర్భంగా లో మధ్యాహ్న భోజనం ఇంచార్జి ఎవరు అని అడుగగా అక్కడకి వచ్చిన టీచర్ ను బీర్ల అయిలయ్య కూర బాగోలేదని మండిపడ్డారు.దీంతో ఆ టీచర్ వినూత్నమైన రీతిలో,వెలుచుపుతూ బీర్ల అయిలయ్య కి సమాధానం ఇచ్చింది..దీంతో మన విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని అనడం తో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పైన ఆ టీచర్ దురుసుగా మాట్లాడింది.దురుసుగా మాట్లాడిన







టీచర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవలన్నారు.అనంతరం క్లాస్ రూమ్ లో విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా,చదువు ఎలా చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు..పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుపగా,సొంత నిధులతో వాటి మరమ్మతులు చేయించాలని,స్థానిక నాయకులకు బీర్ల అయిలయ్య తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు

మందమర్రి టౌన్ జూన్ 28 (తెలంగాణ పత్రిక)

కార్మిక మరియు గనుల శాఖ మంత్రి, చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు మందమర్రి మార్కెట్ సంజయ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరు నియోజక యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నేరటి వెంకటేష్,రాయబారపు కిరణ్,చిప్పకుర్తి శశిధర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు భారతరత్న అవార్డు గ్రహీత, తొలి తెలుగు ప్రధాని తెలంగాణ నుండి కూడా మొట్టమొదటి ప్రధాని మంత్రి అని మరియు బహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ఆ మహనీయుని కి ఇదే ఘన నివాళి అని తెలియజేయడం జరిగింది.



కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్,రాజేష్,రాజు పాల్గొన్నారు. రమేష్,చోటు,సూరజ్ కిరణ్,సతీష్,బాచి,చింటూ,శంకర్,

# సతీష్ కు స్వాగతం శ్యామ్ సుందర్ కి వీడుకోలు

మందమర్రి టౌన్ జూన్ 28 (తెలంగాణ పత్రిక )




కాసిపేట-1గనికి నూతనంగా మేనజర్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ కీ స్వాగతం పలికి సన్మానించి అలాగే ఇదే గని నుండి బదిలీ పై వెళ్తున్న అండర్ మేనజర్ శ్యామ్ సుందర్ కీ కాసిపేట-1 గని టీబీజీకేస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో గని టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు సెంట్రల్, ఏరియా ,యువ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన దాత పరుచూరి మనోహర ప్రసాద్

చర్ల జూన్ 28(తెలంగాణ పత్రిక)



చర్ల మండల పరిధిలో ఉన్న ఎమ్ పీ యూ పీ ఎస్ లింగాపురం పాఠశాలలో శనివారం ఉచిత నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దాత పరుచూరి మనోహర ప్రసాద్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో నాణ్యమైన విద్య అందుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కూడా రూ 40 వేలు విలువ చేసే బెంచీలు, నోట్ బుక్ లు పాఠశాలకు వితరణ చేసామన్నారు. తన సొంత ఊరుకు సేవ చేసే అదృష్టం వారికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతు పిల్లలు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని అభిలాషించారు. మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారని, మౌలిక సదుపాయాల లేమిని ఇటువంటి దాతలు ముందుకు వచ్చి తీరిస్తే పిల్లల భవిష్యత్తు బంగారమవుతుందని, ప్రతీ ఒక్కరూ కూడా ఇదే మార్గదర్శకంగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రాజు, సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాధి నరేంద్రబాబు, ఉపాధ్యాయాలు నరేష్, ప్రత్యూష, గ్రామ పెద్దలు బండారి రామకృష్ణ, మేడిచర్ల సూర్యరాజు, నీలి ప్రకాష్, తడికల నరేష్, మనోహర్, మేడబత్తిని వాసు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివి కి నివాళి అర్పించిన బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల టౌన్ జూన్ 28

(తెలంగాణ పత్రిక)



భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.వీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దేశానికి మాజీ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ డి. లక్ష్మీనారాయణ, తంగళ్ళపల్లి మండల శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు గజబిన్ కార్ రాజన్న, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి, బి రామ్మోహన్, మాజీ కౌన్సిలర్లు దిడి రాజు, దార్ల సందీప్, రిక్కుమల్లె సంపత్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, బండ నరసయ్య, చంద్రయ్య గౌడ్, రామ్మోహన్, రవి, ప్రేమ్, మహేష్, అమర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని

## బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న

ములుగు,మంగపేట,జూన్28 (తెలంగాణ పత్రిక)



ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారు అని తెలిపారు. అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

# వారం రోజుల్లో ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకుంటాము

- హామీ ఇచ్చిన మండల తహశీల్దార్ శ్రీనివాస రావు
- ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను ఫెన్సింగ్లను తొలగించాలి
- చర్ల మండల సీపీఐ నాయకత్వం తహశీల్దార్ కి వినతి పత్రం
- తక్షణమే చర్యలు తీసుకోవాలి
- సీపీఐ రాష్ట్ర నాయకులు కల్లూరు వెంకటేశ్వర్లు

చర్ల జూన్ 28( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చర్ల చెక్కులోని 117 సర్వే నెంబర్ లో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవిన్యూ వారు స్వాధీన పరుచుకోవాలని శనివారం మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చర్ల మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల అవసరాలకు సెంటు భూమి కూడా ఉండే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చర్ల చెక్కులో సర్వేనెంబర్ 117 లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కొన్ని పార్టీల అండదండలతో ఆక్రమించారని, ఆక్రమించిన భూములను ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు అమ్మకాలు జరుపుతున్నారని అన్నారు. ఎకరాల ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమించి, అమ్మకాలు జరుపుతుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎక్కడో ఉన్న పట్టాను చూపిస్తూ ఆక్రమించిన భూములకు పట్టాలు ఉన్నాయని ప్రజలని మభ్యపెడుతున్నారని, ధ్వజమెత్తి ప్రశ్నించిన వారిని ఆక్రమణదారులు బెదిరిస్తూ, ప్రభుత్వ భూములు వారి సొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ దుర్మార్గాలకు ఒక పార్టీ అండగా ఉండడం బాధాకరమన్నారు. తక్షణమే ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని, ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిలో నిర్మించిన రేకుల షెడ్లను, ఫెన్సింగ్ లను తొలగించాలన్నారు. అక్కడి ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజలని ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం చర్ల తహాసిల్దార్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చర్ల తాసిల్దార్ మాట్లాడుతూ వారం రోజుల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకుంటామని, ఇకమీదట ఎవరు ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా కఠిన చర్యలు చేపడతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు అడ్డగర్ల తాతాజీ, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కల్లూరి సీతారాములు, ఉప్పులూరు వెంకట నరసమ్మ, బీఎస్పీ సీనియర్ నాయకులు కొండా చరణ్, గోగీకార్ రామ్ లక్ష్మణ్, సామల ప్రవీణ్, చెన్నా మోహన్, కొండా కౌశిక్, గుర్రాల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలపై వేములవాడ పట్టణ,జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు దాడులు

**10 టిప్పర్లు,02 హిటచి జేసిబి లు,ఒక కారు స్వాధీనం.**

**నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవు.**

**మట్టి త్రవ్వకలు,రవాణా,నిల్వలపై చట్ట ప్రకారం సంబంధిత శాఖ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్.**

వేములవాడ, జూన్,28, తెలంగాణ పత్రిక.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. వేములవాడ పట్టణ పరిధిలోని కోడిముంజ గ్రామ శివారులో గల రామప్ప ఆలయం నుండి నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, జిల్లా టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంయుక్తంగా దాడులు చేయగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా 10 టిప్పర్లు,02 హిటచి జేసిబిలు,ఒక కారు స్వాధీనం చేసుకొని స్టేషన్ కి తరలించి విచారణ అనంతరం ముగ్గురు వ్యక్తులు అయిన 1.ఉత్తమ్ కరుణాకర్, 2.భువనగిరి మహేష్,3.లంబ ప్రశాంత్ లపై కేసు నమోదు చేయడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.



# పీవీ నర్సింహారావు నాయకత్వం అందరికీ ఆదర్శం.

**ఘనంగా పీవీ నరసింహారావు జన్మదిన వేడుకలు.**

హైదరాబాద్ జూన్ 28 (తెలంగాణ పత్రిక)

పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ పీవీ రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీ గా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా అనేక పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడు పీవీ నరసింహారావు అని తెలిపారు.పి.వి. నరసింహారావుకు 2024 ఫిబ్రవరి 9న భారతరత్న పురస్కారం పొందిన గొప్ప నాయకుడని గుర్తు చేసుకున్నారు.నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ పటిమతో అనేక విజయాలు సాధించారని, అందరికీ ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు.పీవీ ముఖ్యమంత్రి గా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, ముఖ్యంగా భూ సంస్కరణలు అమలు చేసిన ఘనత ఆయనదే అని అన్నారు.పీవీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలలో ఎన్నో గొప్ప మలుపులు, పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నో అవినీతి ఆరోపణలు ప్రభుత్వాన్నీ, పీవీని చుట్టుముట్టాయి. దివాలా తీసే స్థాయికి చేరుకున్న ఆర్థికవ్యవస్థకు పునరుజ్జీవం కల్పించేందుకు, సంస్కరణలకు బీజం వేసాడు. తన ఆర్థికమంత్రి, మన్మోహన్ సింగ్ కీ పూర్తి స్వేచ్ఛనిచ్చి, సంస్కరణలకు ఊతమిచ్చాడు. ఆ సంస్కరణల పర్యవసానమే, ఆ తరువాతి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన అద్భుతమైన అభివృద్ధి. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేర్కొంటారు.ఆ మహా నాయకుని జీవితం ప్రతీ ఒక్కరు అధ్యయనం చేసి, ఆ గొప్ప స్ఫూర్తితో ముందుకు సాగితే అనేక విజయాలు సాధించవచ్చని అన్నారు.ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్లే రామారావు, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, గూడెపు



ఓదెలు, మారేపల్లి ప్రశాంత్, గంగారం మహేష్, ధర్మకర్తలు గౌడిశాలపరమేశ్వర్, గోలి కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లయ్య, మ్యాడదా తిరుపతిరెడ్డి, మరి వీరారెడ్డి, బుర్ర రమేష్ , బీనవేణి మహిపాల్ యాదవ్, ఆరేరమేష్ రెడ్డి పిట్టల సతీష్, రెడ్డి సారంగం,ఆకునపల్లి వెంకటేష్, జిల్లా జలంధర్ రెడ్డి, భోగం పృథ్వీరాజ్, కంగాటి శ్రీనివాస్ రెడ్డి, తాడెం దిలీప్, మారేపల్లి వంశీ, పెద్ది అభిలాష్, మంకు ఐలయ్య, ఉప్పుల ఆయిల్ రెడ్డి, మారేపల్లి రమేష్, కొత్తూరు రాజేందర్, వేముల తిరుపతి, జక్కు కుమారస్వామి, మోత్కూరు శ్రీనివాస్, తాళ్లపల్లి వెంకటేష్, తట్ల కుమార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.


# గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

అనంతగిరి : జూన్ 28 (తెలంగాణ పత్రిక )

అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా 32 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించి. గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో సరదాగా మాట్లాడుతూ గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు 55 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.గ్రామంలోని ఉన్న ప్రైమరీ, హైస్కూల్ లకు ఏ ఏ అవసరాలు ఉన్నాయో



స్కూల్ ఉపాధ్యాయుల ద్వారా వినతి పత్రాన్ని కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,



గుండాలపల్లి వెంకన్న, అధికారులు ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ, మండల రెవెన్యూ అధికారులు, మరియు అంగన్వాడిల ఇంచార్జ్ మంగ, అంగన్వాడి టీచర్లు, గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది,మండల స్థానిక నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో రెవెన్యూ శాఖలో నిర్లక్ష్యాపు నీడలు



**వేములవాడ, జూన్ ,28,తెలంగాణ పత్రిక.**
వేములవాడ పట్టణ రెవెన్యూ శాఖలో ఫైళ్లు కదలకుండా మూలల్లో పడి ఉండడంతో. ఎంసెట్ కౌన్సి లింగ్ ప్రారంభమైన ఈ సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పై చదువుల కోసం అవసరమైన కాస్ట్, ఇన్‌కమ్, నివాస ధృవీకరణ పత్రాలు, జనన ధృవీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న విద్యార్థులకు కనీసం స్పందించే అధికారి కనిపించక పోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.గత 25 రోజులుగా తన కొడుకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఓ తండ్రి, "కనీసం దరఖాస్తు పరిస్థితి ఏంటి అని అడిగితే.. అధికారులు రేపు రమ్మంటూ కాలయాపన చేస్తున్నారు. సమస్యకు పరిష్కారం లేదు, బాధితుల వైపు చూసే వారే లేరు" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.విద్యార్థుల భవిష్యత్తు పెండింగ్‌లో పడకుండా. అత్యవసర ధృవపత్రాలు వీలైనంత తొందరగా అందించేలా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మంత్రిగారు ఆర్డీఎస్ రైతులను ఆదుకోండి

**మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే విజయుడు**



**గద్వాల్/తుమ్మిళ్ల**

**జూన్, 28 తెలంగాణ పత్రిక**
జోగులాంబ గద్వాల జిల్లా రిజర్వాయర్లను వేగవంతం చేయండి చిన్నోనిపల్లె నెట్టెంపాడు పనుల పై దృష్టి పెట్టండి జిల్లా రైతుల తరపున మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే విజయుడు జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారుశనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గద్వాలలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన క్రమంలో జిల్లాలోని సాగునీటి సమస్యలను రైతుల తరపున వివరిస్తూ ఎమ్మెల్యే విజేయుడు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఆర్డిఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో ప్రధానంగా రైతులకు ఆయువుగా భావించే మల్లమ్మ కుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను పూర్తిచేసి ఆర్డీఎస్ ఆయకట్టులో డిస్ట్రిబ్యూటర్ వరకు నీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నోని పల్లె నుండి ఆర్డీఎస్ కు లింకు కలిపి ఆయకట్టుకు మరింత జీవం అందించాలని ఆయన మంత్రిని కోరారు. ప్రస్తుతం ఉన్న తుమ్మిళ్ల మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీరు అందుతున్నప్పటికీఅది తాత్కాలిక ప్రయోజనంగా మారుతుందని, రిజర్వాయర్లను నిర్మించి, ఆయకట్టుకు శాశ్వత ప్రయోజనం కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు,ఇతర అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## దివ్యాంగులకు స్వయం ఉపాధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి

**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్ ,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**



**కోరుట్ల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 28**
వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మహిళ శిశు సంక్షేమ, వయోవృద్ధుల, దివ్యాంగ,ట్రాన్స్ జెండర్ల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించుకునేందుకు 50,000 రూపాయలు సబ్సిడీ కింద చెక్కులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,డిడబ్ల్యుఓ నరేష్ సిడిపిఓ మణెమ్మ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు ఇచ్చిన దరఖాస్తులను వివిధ విభాగాలలో విభజించి విచారం చేపట్టనున్నట్లు

**వెల్దుర్తి మండల తాసిల్దార్ బాల లక్ష్మి**



**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 28 (తెలంగాణ పత్రిక):**
వెల్దుర్తి మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిశాయని తహసిల్దార్ బాలలక్ష్మి తెలిపారు. జూన్ 3 నుండి 14వ తేదీ వరకు నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 2435 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ బాల లక్ష్మి తెలిపారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను వివిధ విభాగాలుగా విభజించి విచారణ చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. సోమవారం నుండి రైతులకు నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జులై చివరి నాటికి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# జూన్ 30న పూసుగూడెంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమావేశం

**చర్ల మండల నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలి**

**చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపు**



**చర్ల జూన్ 28(తెలంగాణ పత్రిక)**
చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో శనివారం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని 6 గ్యారెంటీలు, 420 హామీలు, జిల్లాకు సాగునీరు అందివ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేసే కార్యక్రమానికి చర్ల మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపునిచ్చారు. జూన్ 30వ తేదీ సోమవారం పూసుగూడెం గ్రామం వద్ద భద్రాద్రి కొత్తగూడెం టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండ ప్రధానం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు హాజరవుతున్నారని ఎన్నికల్లో గెలుపుకోసం అనేక వాగ్దానాలు చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో విఫలం అయ్యిందని, ప్రజలను మోసం చేస్తూ పథకాల పేరుతో రోజుకో మాట చెపుతూ కాలం గడుపుతున్నారే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాకు సాగు నీరు అందించాలని నిర్మాణం చేస్తే, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు చుక్క నీరందించకుండా వేరే జిల్లాకు తరలించడం అన్యాయమని, భద్రాద్రి జిల్లాకు సాగు నీరు అందించాల అన్నారు. భవిష్యత్ లో గ్యారెంటీ కార్డు ద్వారా ప్రజలకు వాగ్దానం చేసిన హామీలన్నీ అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని, భవిష్యత్ లో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో తగిన బుద్ధి చెబుతారమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి, కట్టం కన్నారావు, ఎస్ టీ సెల్ కారం కన్నారావు, బీసీ సెల్ వెంకటేశ్వరావు, ఎస్ సీ సెల్ కొంబత్తిని రాము, యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్, టౌన్ కార్యదర్శి కుకడపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## హద్దురాలను తొలగించి దౌర్జన్యం చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలి.

**బాధితులు జోగు శంకరయ్య అంజయ్య.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 28.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామంలో జోగు చంద్రమ్మ కుమారులైనజోగు శంకరయ్య అంజయ్య మీడియాతో మాట్లాడుతూ. వ్యవసాయ పట్టా భూమి 2014 సంవత్సరంలో సర్వే నంబరు 339 లో ఇద్దరికీ కలిపి ఆరు ఎకరాల 24 గంటల భూమి పట్టా కలదు ఇట్టి భూమికి హద్దులుగా గత 40 సంవత్సరాల క్రితం బండలు నాటి ఉన్నవి ఇట్టి బండలను కొందరు వ్యక్తులు బోయ శ్రీనివా సు బోయ బాబు మరియు బూడిదయాదయ్య లు అక్రమంగా మా పట్టా భూమిలోకి చొరబడి హద్దులుగా ఉన్న బండలను ధ్వంసం చేసి తరి పొలంలో కూడా బండలు పడవేసి కంప వేసిన ఇదేమిటని ప్రశ్నించగా పట్టాదారుడైన జోగు శంకరయ్య గారిని చంపుతామని బెదిరిస్తున్నారు. శంకరయ్య భార్యను అమ్మగారిని కూడా నానా బూతులు తిడుతూ వాళ్ల ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ బెదిరిస్తున్నారు,మీరు ఈ ఊరిలో ఉండవద్దని చంపుతామని మారణాయుధాలతో బెదిరిస్తున్నారు, బోయ బాబు వైఫ్ ఆఫ్ లావణ్య కు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయ్యిందని ముగ్గు పోయించడానికి హద్దులు తీసివేసినామని ఇంటి నిర్మాణాన్ని మా పట్టా భూమిలో నిర్మిస్తామని అక్రమంగా బెదిరిస్తూ ఊరి వీధులు సంచరిస్తున్నారు, మాకు మా కుటుంబ సభ్యులకు ప్రాణహా ఉన్నదని పలుమార్లు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన పరిష్కారము దొరకలేదు,ఇకనైనా వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని పత్రికా ముఖంగా తమ గోడును తెలుగు పోసుకుంటూ మాట్లాడినారు, గతంలో భూమి సర్వే చేసి పంచనామా కూడా చేసినారు గతంలో ఉన్న హద్దులు ఏ విధంగా ఉన్నాయో ఆ విధంగానే ఉండాలని మీడియా ద్వారా మేము కోరుకుంటున్నాము మేము చట్టాన్ని గౌరవిస్తాము, దయచేసి హద్దులు సరిచేయాలని , రెవెన్యూ డిపార్ట్మెంట్ ని, పోలీస్ సిబ్బంది స్పందించగలరని మీడియా ద్వారా తెలియజేస్తూ మాట్లాడినారు,



# బీసీలపై రాజకీయ పార్టీలది సవతి తల్లి ప్రేమ

**-42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే ఎన్నికలకు పోవాలి**

**-లేకుంటే జులై మొదటి వారంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 28( తెలంగాణ పత్రిక):**
బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని, జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా బీసీలకు ఇచ్చేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని, గల్లి నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన హన్మకొండ ఫాతిమా నగర్ వైష్ణవి గ్రాండ్ హెూటల్లో స్థానిక సంస్థల ఎన్నికలు – బీసీల రిజర్వేషన్ల పెంపు అనే అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. నెల రోజుల్లో రిజర్వేషన్లు నిర్ణయించి ఎన్నికల సంఘానికి నివేదించాలని హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం ఇంకా చర్యలు చేపట్టడం లేదన్నారు. బిజెపి నాయకులు గల్లీలో ఒక మాట ఢిల్లీలో మరో మాటతో రోజుకొక మాట చెప్తూ బీసీలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీసీల వ్యతిరేక పార్టీ అని, కాంగ్రెస్, బిజెపిలు మాత్రమే రిజర్వేషన్లను తేల్చాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. బిజెపికి బీసీల ఓట్లు కావాలంటే 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పుడు గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను బీసీలకు అప్పగించాలని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని మీ బాపు కేసీఆర్ తో ప్రకటింపజేయాలని, అప్పుడే బీసీలు బీఆర్ఎస్ పార్టీని నమ్ముతారన్నారు. అసలు స్థానిక సంస్థల కోటాలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి కుదించి బీసీలకు తీరని అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, అలాంటి బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపి, బీసీలకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చామన్నారు. అలాగే బీసీలు అంటే చిన్నచూపు చూస్తున్న బిజెపి రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదింపజేసి, గవర్నర్ కు పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఉందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, 42 శాతం బీసీ బిల్లును ఆమోదింపజేయాలని, లేకుంటే తెలంగాణలో బిజెపిని మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డా: చిర్ర రాజు, టి శోభరాణి, మాదం పద్మజాదేవి, కాసగాని అశోక్ గౌడ్, డా: సంగాని మల్లేశ్వర్, వేముల మహేందర్, వల్లాల జగన్ గౌడ్, పంజాల మధు, తెల్లా కిషోర్, తెల్లా సుగుణ, బూర్గుల ప్రమోద, బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**వరంగల్ జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి**





**పరకాల నియోజకవర్గం జూన్ 28 తెలంగాణ పత్రిక**
శాంతి మండల సమాఖ్యలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థబి గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమం అమలుతీరును పరిశీలించడానికి రాష్ట్రస్థాయి బృందం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ చేయుటకు సభ్యుల వివరాలు అడల్ట్ ఎడ్యుకేషన్ సంబంధించి వివో కు 60 మంది సేకరించిన పేర్ల జాబితాను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ అరుణశ్రీ అహమ్మద్ , నాగేశ్వర్ రావు ఎంఈఓ రాము ఏపిఎం కిషన్ ,సీసీలు కృష్ణమూర్తి ,రాజయ్య, ఏలియా, సురేష్,మండల టాస్ ప్రోగ్రామ్ సాభీర్ అకౌంటెంట్ సుజాత కంప్యూటర్ ఆపరేటర్ మండ.కృష్ణ శివరాజ్, సీఆర్పీలు మొగిలి, సారంగం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ అరుణశ్రీ మాట్లాడుతున్నారు

## సార్వత్రిక సమ్మెకు మధ్యాహ్నం భోజనం కార్మికుల మద్దతు



**మఠంపల్లి, జూన్28(తెలంగాణ పత్రిక)**
దేశవ్యాప్తంగాజులై 9న జరిగే సార్వత్రిక సమ్మె మఠంపల్లి మండల మధ్యాహ్నం కార్మికులు సంఘీభావం తెలుపుతూ సమ్మె నోటీసు ను సిఐటియు ఆధ్వర్యంలో సి ఆర్ పి జ్వానస్ కి శనివారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియ్య ,మధ్యాహ్న భోజన అధ్యకురాలు శా0త కుమారి, లత,సత్యవతి ,రాజ్యలక్ష్మి, తధితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి..

**నర్సంపేట జూన్ 28 తెలంగాణ పత్రిక**



నర్సంపేట పట్టణానికి చెందిన మిత్రుడు మాలే రాజేశ్ – సునీత దంపతుల కుమార్తె వివేకా సింధు కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ప్రముఖ వ్యాపారవేత్తలు దొడ్డ రవీందర్ ,సైప సురేష్ ,బాదం రంజిత్ ,విజయ్ ,శివ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను ,కొంకిస విఘ్నేష్ ,జూలూరి మనీష్ ,జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ,బానోత్ రాజేందర్ ,అబ్బారబోయిన రాజు , బీజేవైఎం ఖానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ ,భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.

**భూభారతి లోని లోపాలను వెంటనే సవరించాలి.**

**ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు.**

**నర్సంపేట జూన్ 28 తెలంగాణ పత్రిక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో విఫలం చెందిందని, తక్షణమే పూర్తిస్థాయిలో 6 గ్యారంటీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించుకోవాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( ఐక్య)– ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా దుగ్గొండి మండల తహసిల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కుసుంబ బాబురావు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలోని లోపాలను తక్షణమే సవరించి పేద ప్రజలకు అండగా నిలవాలని, పెంచిన విద్యుత్ బస్ చార్జీలను తగ్గించాలని అంతేకాకుండా గ్రామాలలో కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ కేటాయింపులు చేస్తున్నారని, తద్వారా పేద బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా 6 గ్యారంటీలను అమలు సంపూర్ణంగా అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని, లేనియెడల ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగేల్లి కొమురయ్య, పేర బోయిన చేరాలు,మేరుగు సుధాకర్, ఐలోని, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**కరీంనగర్ టౌన్, జూన్ 28(తెలంగాణ పత్రిక)**



కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు చిన్నారుల మేదస్సు కు పదను పెట్టే క్రీడ చదరంగం అని అన్నారు. చెస్ క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వా హకులకు సూచించారు. మూడవ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి కాళీ చరణ్, భరద్వాజ్, సాగర్, తదితరులుపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అల్లం బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

**పరకాల నియోజకవర్గం జూన్ 28 తెలంగాణ పత్రిక**




గీసుకొండ మండలం గంగదేవిపల్లి లోని కూస రాజయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని అల్లం బాల కిషోర్ రెడ్డి 5,000 వేల రూపాయల హార్థిక సహాయం అందించిన సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి వీరగోని రాజ్ కుమార్ గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి పెండ్లి పెద్ద మల్లారెడ్డి ఎరుకల రమేష్ కడ్దూరి రాజిరెడ్డి గోనె పెద్ద రాజు గోనె చిన్న రాజు ఎరుకల రాజయ్య మమిండ్ల లింగమూర్తి కూస సూరయ్య మేడిద కృష్ణ పెండ్లి కృష్ణ పెండ్లి కొమురెల్లి గోనె జెపాల్ ఎరుకల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ ఆందోళన -సమ్మెను జయప్రదం చేయండి

**విజయవంతం చేయాలని ధనుంజయ నాయుడు పిలుపు**

**మఠంపల్లి, జూన్ 28(తెలంగాణ పత్రిక)**



కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని, దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు శనివారం బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రత కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని అన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపునయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో నివసిస్తున్న వాడ బలిజ'లకు చెరువు'లపై పూర్తి హక్కులు కల్పించాలి.

**తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు. డర్ర దామోదర్**

**వెంకటాపురం తెలంగాణ పత్రిక జూన్ 28**



తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు డర్ర దామోదర్ అధ్వర్యంలో. హైదరాబాద్'లోని. తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతం మంతట లక్షలాది జనాభాగా నివసిస్తున్న మాకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అందకపోవడం దురదృష్టకరమని తెలిపారు.ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్నటువంటి చెరువుల్లో, కుంటల్లో ప్రాజెక్టులలో వేసే చేప పిల్లల పెంపకం, చేపల వేట పై సాంప్రదాయ మత్స్యకారులమైన మాకు సర్వహక్కులు కల్పించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లాల్లో గోదావరి తీర ప్రాంతంలో కొంత భాగం భద్రాచలం ఐటిడిఏ, ఎటురునాగారం ఐటీడీఏ పరిధిలో 1/70 యాక్ట్ అమలులో ఉన్నందున మా యొక్క వాడ బలిజ కులస్తులకు అన్యాయం జరుగుతుంది అని తెలియజేశారు. వేల సంవత్సరాలుగా మా తాత, ముత్తాతల నుండి జీవనం సాగిస్తూ ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన మమ్మల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం జరిగేటట్లుగా చూడాలని, ముఖ్యంగా ప్రభుత్వం తరఫున పూర్తి విచారణ జరిపించి వందలాది సంవత్సరాలుగా నివసిస్తున్న బీసీలమైన మాకు 42 % హక్కులు కల్పించాలని, లేనియెడల జనాభా ప్రాతిపదికన ఎస్టీ జాబితాలో చేర్పించేటట్లుగా తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మత్స్య లైసెన్సుల విషయంలో జాప్యం జరుగుతుందని అక్కడ ఉన్నటువంటి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేయగా వెంటనే స్పందించిన మత్స్య శాఖ చైర్మన్ ఫోన్ లైన్ లో సంబంధిత ములుగు జిల్లా అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకోగా చట్టపరమైన అడ్డంకులు ఏమైనా ఉంటే మార్కెటింగ్ సొసైటీలు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెటింగ్ సొసైటీలు గతంలోనే ఉన్నాయని తెలియజేయగా గతంలో ఉన్నప్పుడు కొత్త సభ్యత్వాలు ఎందుకు చేర్పించుకోవట్లేదని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసి, వాజేడు మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామానికి చెందిన 191 ఫైళ్ల విషయం గత ఆరు నెలలుగా ఆఫీసుల చుట్టూ తిరిగిన పట్టించుకోవట్లేదని తక్షణమే మార్కెటింగ్ సొసైటీలో చేర్పించాలని సూచించారు. గోదావరి ప్రాంతంలోని జిల్లాలోని ప్రతి మండలం నుంచి సభ్యత్వాలు తీసుకొని ఒక సెట్ జిల్లా అధికారికి, మరో సెట్ హైదరాబాద్ తన కార్యాలయానికి పంపించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు మండలాల కలిపి ఒకటే సొసైటీ ఉండడం ఏమిటని వెంటనే అది విడదీసి ఏ మండలం ఆ మండలానికి మత్స్య సొసైటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో.తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధనరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, వాజేడు మండల యూత్ ప్రెసిడెంట్ బొల్లె విజయబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పుల రామకృష్ణ, అల్లి నరేష్, ముత్తబోయిన ప్రసాద్, అల్లి రాంబాబు, గగ్గూరి క్రిష్టార్జునరావు, కొప్పుల మల్లికార్జునరావు, మెట్టుబెల్లి సుధాకర్, కొప్పుల నారాయణ, కొప్పుల అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## CMRF చెక్కులు పంపిణీ చేసిన కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

**(తెలంగాణ పత్రిక )జూన్28**





వివిధ చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%)కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు కూసుమంచి మండల నాయకులు.పాలేరు శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను రూ.25,00000/–(లక్షలు) శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, "అత్యవసర ఆరోగ్య సమస్యలున్న వారికి అపన్న హస్తంగా %జవీ=ఖీ% నిధి ఉపయోగ పడుతుంది. %జవీ=ఖీ% బాధితులకు భరోసా కలిగిస్తున్నది అని అన్నారు". తమకు %జవీ=ఖీ% నిధులు రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఏర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్ట్ లు బొంగ నాయక్, మొక్క ఉపేందర్, జీళ్ళచేరువు గుడి చైర్మన్ సత్యనారాయణ, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ వడిత్య సేత్రం, మాజీ ఎంపిపి జూకురి గోపాలరావు, నాయకులు కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి, బజ్జురి వెంకట్రెడ్డి, చాట్ల పరుశురాం, కంచర్ల జీవన్ రెడ్డి, బిష్మ చారి, వీరభద్రం, చిలకబత్తిని రామారావు, రామిరెడ్డి, పేంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, చందర్,అర్వపల్లి మల్లికార్జున్, పిట్ట సత్యనారాయణ రెడ్డి, మీరా సాహెబ్, మరియు యూత్ విభాగం బెల్లంకొండ శరత్ గౌడ్, కొండ మహిపాల్, మొహమ్మద్ రఫీ, వడిత్య కుమార్ నాయక్, వడిత్య సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి లబ్దిదారులు మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి సిరిసిల్ల పట్టణ నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం




భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ నూతన కమిటీ నియామకం కాగా పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ, పూర్వ పట్టణ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. శివనగర్ శివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పట్టణ పాత కొత్త కమిటీలు కలిసి పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని కోరారు. గతంలో బిజెపి ఆనాడు రవీందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పై బిజెపి జండా ఎగరవేసిందని ఐదేళ్ల పాలనా కాలంలో సిరిసిల్ల నలుమూలల అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపెట్టారని వెల్లడించారు. సిరిసిల్లలో ఎక్కడికి వెళ్లినా అతను చేసిన పనులు ప్రతి ఒక్కరు గుర్తు చేస్తారన్నారు. పాత బస్టాండ్ లో బస్టాండ్ నిర్మాణం అక్కడి షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్లో షాపింగ్ కాంప్లెక్స్, కార్గిల్ లేక్, సెంట్రల్ లైటింగ్, బీవైనగర్ లో రోడ్లు, మురికి కాలువలు ఇవన్నీ ఆనాడే చేసి పెట్టారని, రవీందర్ ను ఆదర్శంగా తీసుకుంటూ వార్డుల్లో ప్రతి ఒక్కరు పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకొని విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెర్గు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు అంకారపు రాజు, కాంభోజ శ్రీధర్, నరసయ్య, కార్యదర్శులు కోడం రవి, సూరం వినయ్ అలాగే ఎనగంటి నరేష్, గాజుల సదానందం, ఉరకొండ రాజు, గుడ్ల విష్ణు, సుంకోజు రమేష్, సుంకరి బాలకృష్ణ, మొగిలి రాజు, పండగ మాధవి, వేముల వైశాలి, బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

**కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు**



**నర్సంపేట జూన్ 28 తెలంగాణ పత్రిక**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి శనివారం ప్రారంభించడం జరిగింది..జిల్లా బీసీ సంక్షేమ శాఖ, ఆబ్కారీ శాఖల ఆధ్వర్యంలో డివిజన్ లోని ఆరు మండలాలకు చెందిన 214 మంది గీత కార్మికులకు కిట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుస్పలత,కందాల శంకరయ్య గౌడ్,ఆబకారి సీఐ నరేష్ రెడ్డి,ఎస్ఐ శార్వాణి,గౌడ జనహక్కుల పోరాటం సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,పొగాకు వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్,పోగాకు సాయితేజ గౌడ్,భూపతి మల్లంపల్లి గౌడ సంఘం సభ్యులు అరేల్లి ప్రకాష్ గౌడ్, కక్కేర్ల రాజు,రమేష్, రాజు,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గీత మర్యాదగాక పూర్వంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**సారంగాపూర్ జూన్ 28(తెలంగాణ ప్రతిక):**
సారంగాపూర్ మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గీతా ను భారత రాష్ట్ర సమితి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు తేలు రాజు ,మండల యూత్ అధ్యక్షులు మదన్ , బండారి వెంకటేష్ బాధనేని వెంకటేష్ ,వేణు లైశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**వర్ధన్నపేట జూన్ 28 (తెలంగాణ పత్రిక)**
పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. గత విద్యా సంవత్సరం ఇద్దరూ విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 11 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రమీల ని యం ఈ ఓ మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు అభినందించారు. ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల నమోదు పెరిగినందున మరొక ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా పాఠశాలకు సర్దుబాటు చేసినట్టుగా విద్యాశాఖ అధికారి లింగారెడ్డి తెలిపారు.

# సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ సెర్మనీ.




**సంగారెడ్డి కాంసెన్సీ**

**తెలంగాణ పత్రిక జూన్ 28**
సదాశివపేటలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ శర్మని 2025 -2026 విద్యా సంవత్సరంలో హెడ్ గర్ల్ , హెడ్ బాయ్ ని ఎంచుకోవడం జరిగింది. హెడ్ గర్ల్ గా M. హర్ష శ్రీ, హెడ్ బాయి గా P. ఆర్యన్ శ్రేయస్ నీ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సంజీవ్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే న్యాయకత్వ లక్షణాలను తెలుసుకొని నాయకుడిగా ఉన్నప్పుడు ఎలాంటి బాధ్యతలు చేపట్టాలి ఏ విధంగా బాధ్యతగా ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల చైర్మన్ ఈ అంతోని రెడ్డి మాట్లాడుతూ నాయకుడు అనేవారు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు తగిన పరిష్కారాన్ని చేకూర్చాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సదాశివపేట CI వెంకటేష్ మరియు C Iడేనియల్ గారు మరికొందరు పోలీస్ బృందం హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సబితా డానియల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేకి నీ కలిసిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)**

**జూన్ 28**
హైదరాబాద్ లో గనులు,కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ ని కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు అయిన అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ఐటిఐ కి అనుబంధంగా ఉన్న కేంద్రానికి అప్రోచ్ రోడ్డు బాగాలేదని ,డబల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగ స్పందించిన మంత్రి సంబంధిత అధికారి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శశాంక్ తో సైతం మాట్లాడడం జరిగింది అని,అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# ఉద్యోగ నిర్వహణలో మనము చేసిన సేవలే గుర్తింపునిస్తాయి..

**ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి...**

**మండల విద్యాధికారి ఎన్ శంకర్.**





**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 28**
ఉద్యోగ నిర్వహణలో మనము చేసిన గుర్తింపునిస్తాయని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మండల విద్యాధికారి ఎన్ శంకర్ రిటైర్డ్ విద్యాధికా రెడ్డి అంజయ్యలు అన్నారు. శనివారం నాడు నంది కంది జిల్లా పరిషత్ ఎస్ఏసోషల్సడీస్ఉపాధ్యాయులుశ్రీమతిఅయ్యవారి ప్రభావతి విజయ్ కుమార్. ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎన్.శంకర్ రిటైర్డ్ మండల విద్యాధికారి డి అంజయ్య మరియు విశిష్ట అతిథులు హాజరై ఆమెను శాల్వా పూల దండలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రభావతి మేడం ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరి 41 సంవత్సరాలు సేవలందించడం జరిగిందని నంది కంది పాఠశాలలో ఏడు సంవత్సరాల విధి నిర్వహణలో మంచి సేవలు అందించడం జరిగిందని. విధి నిర్వహణ చేసిన గుర్తింపుని ఇస్తాయన్నారు. పదవి విరమణ అనంతరం శేష జీవితమంతా కుటుంబ సభ్యులతో ఆయువు ఆరోగ్యాలతో గడపాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు రాజశ్రీ. కృష్ణయ్య. కృష్ణయ్య జే బసవయ్య. సుజాత. కృష్ణారెడ్డి. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి**



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 28)**
ఖమ్మం : గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం జరిగింది. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాల విక్రయం..!

**శ్రీ చైతన్య పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలి..!!**

**ఏబీవీపీ హుస్నాబాద్ మండల శాఖ డిమాండ్**







**హుస్నాబాద్, జూన్ 28 (తెలంగాణ పత్రిక)**
హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నట్లు హుస్నాబాద్ ఏబీవీపీ మండల శాఖ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అఖిల భారతి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో శ్రీచైతన్య హైస్కూల్లో అక్రమంగా అమ్ముతున్నటువంటి పుస్తకాలు, మరియు నోటుబుక్కులు, డైరీలు విద్యాశాఖ అధికారులచే సీజ్ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేటుపాఠశాలల లో మౌలిక సదుపాయాలు లేకున్నా, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, కేవలం అడ్మిషన్ల కోసం ప్రైవేటు యాజమాన్యాలు, తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని, అని అదేవిధంగా బుక్స్, బెల్టు,మెటీరియల్స్ పాఠశాలలో అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యా నిలయాలుగా ఉండవలసిన పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చేసిన పాఠశాల యాజమాన్యాలపై అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయని వెంటనే జిల్లా విద్యాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్,నగర ఉపాధ్యక్షులు రాజు, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర సోషల్ మీడియా కన్వీనర్ భాను,నగర కన్వీనర్ రుత్విక్,రఘువంశీ,కుమార్, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

# మసి పూసి మారేడు కాయ చేసిన రాష్ట్ర మంత్రులు..!

**హుస్నాబాద్ లో నలుగురు మంత్రుల పర్యటన నవ్వుల పాలు ..!!**

**కొత్తపల్లి, హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారికి మంజూరే రాలేదు..**

**మెడికల్ కళాశాలే రాలేదు పి.జి కాలేజి పెట్టడం ఎలా సాధ్యం..?**

**నేడు కాంగ్రెస్ హయాంలో హుస్నాబాద్ ప్రాంతం కబ్జాలకు, దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మారింది.**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, వొడితల సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**





గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు.కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 95% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు. కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గతైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం ఎన్పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టిఏ కార్యాలయం మహాసముద్రం గండి ప్రాజెక్టు పూడ్చివేత పనులు జాతీయ రహదారి మంజూరు చేయించడం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మార్కెట్ కమిటీలో అదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు ఇలాంటి ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్లకు ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని, మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కూతురు ఆధ్వర్యంలో యూత్

### మాజీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు ఘనంగా




**తెలంగాణ పత్రిక జూన్ 28 రాయికోడ్** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ జన్మదిన వేడుకలు మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ విదర్భన్ రెడ్డి మైనార్టీ నాయకులు రఫీక్ రాజు వీరేశం బాలయ్య మోహన్ రవి పటేల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు సొసైటీ డైరెక్టర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

### ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద లబ్ధిదారునికి రూ. 2 లక్షల 40 వేల చెక్కును అందజేత



**గంగాధర జూన్ 28 (తెలంగాణ పత్రిక) :**
గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన విశ్వనాథం శ్రీనివాస్ కుమార్తె అనారోగ్యంతో బాధపడగా ఆసుపత్రిలో చికిత్స చేయించారు. చికిత్స నిమిత్తం దాదాపు ఆరు లక్షల రూపాయలు ఖర్చయింది. చికిత్స అనంతరం శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా శ్రీనివాస్ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.2 లక్షల 40 వేల ఆర్థిక సాయం మంజూరు చేయించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో శ్రీనివాస్ కు చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యేని సత్యం కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపాడు.

## మంత్రి కూతురు ఆధ్వర్యంలో యూత్ మాజీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు ఘనంగా




**తెలంగాణ పత్రిక జూన్ 28** రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ జన్మదిన వేడుకలు మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు మండల యూత్ ప్రెసిడెంట్ రెడ్డి కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రఫీక్ రాజు వీరేశం బాలయ్య మోహన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు సొసైటీ డైరెక్టర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)**
మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.శనివారం రోజున చౌటుప్పల్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు,వంటశాలను పరిశీలించి,విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు.మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థిని,విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఉన్న మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు.స్వచ్ఛమైన మంచినీటిని మాత్రమే వాడాలన్నారు.మెనూ ప్రకారం పాఠశాలలో మంచి రుచి కరమైన భోజనం అందిచాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు . . వంట గదిని ఎప్పటికపుడు శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ , ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి.. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 28 (తెలంగాణ పత్రిక)**
భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి డిస్పోజల్ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.శనివారం రోజు భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తును భూ భారతి లో నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసు జారీ చేసి విచారణ చేసిన అనంతరం భూ సమస్య దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించి ఫైల్ ఎప్పటికపుడు డిస్పోజ్ చేయాలన్నారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ,భూ సంబంధిత సమస్యలు మార్పులు, చేర్పులు పాత రికార్డుల ఆధారంగానే పరిష్కరించాలని సూచించారు.ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు

- లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తాం
- బుగ్గారం సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 28**
రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ అన్నారు.
జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని తెలిపారు.సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు.జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు.బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకుఅందజేశారు.కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ 17 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మంత్రి పర్యటన సందర్భంగా జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో ధర్మపురి, మల్యాల సీ ఐ లు రాం నరసింహ రెడ్డి, నీలం రవి, ఎస్సైలు శ్రీధర్ రెడ్డి, కుమార స్వామి, కిరణ్, కృష్ణసాగర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా అధికారులు గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 28:**
పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పసుపు రైతుల దశబ్దల చిరకాల కోరిక పసుపుబోర్డును పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు.ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకి దక్కుతుంది అన్నారు.
పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చీమ్ముతూనే ఉన్నాయని అన్నారు.ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని ప్రతిపక్షాల కళ్ళు చెదిరిపోయేల కేంద్ర ఎ హూ ం శా ఖ మంత్రివర్యులు, రాజకీయ చాణిక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం రోజు మన ఇందూర్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయడటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## వేములవాడ బచ్చపన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో గోరింటాకు ప్రత్యేక కార్యక్రమం



**వేములవాడ, జూన్,28. తెలంగాణ పత్రిక.**
వేములవాడ పట్టణంలోని బచ్చపన్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఆషాఢం మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం ఎంతో హర్షాతిరేకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ నేదూరి అనిల్ కుమార్, ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సమూహంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.సాంప్రదాయాలను స్మరించుకుంటూ, ఆషాఢం విశిష్టతను తెలియజేసే విధంగా స్కూల్ ప్రాంగణం కళాత్మకంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు గోరింటాకు యొక్క ప్రాధాన్యం, ఆషాఢం మాసానికి సంబంధించిన విశేషాలపై పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేశ్వరి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాక, వారిలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని తెలిపారు.కరస్పాండెంట్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మన పాత సంప్రదాయాలను తిరిగి గుర్తు చేసి, పిల్లల్లో ఆసక్తిని పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామ ని పేర్కొన్నారు.గోరింటాకు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం పెరిగిందని, వారికి మరిచిపోతున్న మన సంప్రదాయాల పట్ల ఆసక్తి కలిగిందని ఉపాధ్యాయులు తెలియజేశారు.

## 29 తేదీన దళిత సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ



**సంగారెడ్డి జూన్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**
సంగారెడ్డి టీజీఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని దళిత సంఘాల నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టి పి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూపాజీ అనంత కిషన్ కు దళిత సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ, ఆదివారం నిర్వహించనున్నారు. అనంత కిషన్ తూపాజి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న పదవులు చేస్తూ పెద్ద పదవికి ఎదిగినందుకు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు అభినందన సభను ఏర్పాటు చేశారు. సీనియర్ నాయకుడు అయినటువంటి అనంత కిషన్ తోపాజి సంగారెడ్డి పట్టణంలో ప్రతి పనికి ముందుండి నడిపిస్తాడని సంఘాల నాయకులు తెలిపారు. ఇలాంటప్పుడు ఆదివారం నిర్వహించనున్నారు ముఖ్యఅతిథిగా టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరు కావాలని ఆ సంఘం నేతలు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆమె స్పందించి కార్యక్రమానికి హాజరవుతారని హామీ ఇవ్వడం జరిగినది.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూన్ 28:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పీ హెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనకి చేసినారు, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, రాకుండా ప్రతి మంగళ వారం, శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందికి ఆదేశించారు, అలాగే ఆసుపత్రిలో నిర్మాణములో ఉన్న కొత్తగా బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ చెప్పినారు. రంగాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రము పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్ నరసింహరావు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఫార్మసిస్ట్ కుమారి, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, చరిత, ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.శనివారం రోజు చౌటుప్పల్ మండలం మసీద్ గూడెం గ్రామ పంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన అయ్యే విధంగా చూడాలని పంచాయితీ సెక్రటరీ లను ఆదేశించారు. లబ్ధిదారుల దగ్గర డబ్బు లేకుంటే యస్ హెచ్.జి.నుండి అడ్వాన్స్ ఇప్పించి డబ్బు మంజూరి అయిన తదుపరి డబ్బు తీసుకోవచ్చని సంబంధిత పంచాయతీ సెక్రటరీ కు చెప్పడం జరిగింది.ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకొని తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంతో గృహ ప్రవేశం చేయాలన్నారు.అనంతరం మసీద్ గూడెం గ్రామ పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఉపాధ్యాయులు ప్రతి రోజు ఖచ్చితంగా విధులకు హాజరు కావాల్సిందిగా సంబంధిత హెడ్మాస్టర్ కు చెప్పడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఎగ్ బిర్యానీ పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సందీప్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చదువు మానేసిన చిన్నారికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 28 (తెలంగాణ పత్రిక):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి మండలం గూడాడుపల్లి గ్రామానికి చెందిన దాసరపు శ్రీజ (14) చిన్నతనంలోనే శ్రీజ ను వాళ్ళ అమ్మ వదిలేసి వెళ్ళిపోయింది అప్పటినుండి వాళ్ళ నాన్న మానసికంగా కుంగిపోయి తాగుడుకు బానిస అయ్యాడు. అప్పటినుండి శ్రీజను పట్టించుకునే వాళ్ళు ఎవరు లేకపోవడంతో స్కూల్ బంద్ చేసి వేరే ఊరిలో ఒకరి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఉండిపోయింది శ్రీజ పరిస్థితిని చూసి గూడాడుపల్లికి చెందిన చంద్రగిరి శ్రీకాంత్ అనే యువకుడు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆ చిన్నారి దగ్గరికి వెళ్లి శ్రీజ పరిస్థితి తెలుసుకొని వెంటనే ఆ చిన్నారికి బట్టలు, బుక్స్ పెన్నులు, మిగతా సామాను కొనిచ్చి, చిట్యాల కస్తూర్బా హాస్టల్ లో జాయిన్ చేయించడం జరిగింది అలాగే శ్రీజ పూర్తి బాధ్యతలు మేమే చూసుకుంటామని శ్రీజ పై చదువులకు కూడా సహాయక సహకారాలు అందిస్తామని భవిష్యత్తులో ఆమె పెళ్లి కూడా మేమే చేస్తామని చైర్మన్ అయిలి మారుతి తెలియజేశారు అలాగే శ్రీజ పరిస్థితి గురించి తెలియజేసిన చంద్రగిరి శ్రీకాంత్ ని చైర్మన్ అయిలి మారుతి ప్రత్యేకంగా అభినందించారు ఇలాగా ఇంకా ఎవరైనా ఉంటే మా ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి తెలపమని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చిట్యాల మండల ఇంచార్జ్ లౌడియ రాజునాయక్, దుగ్యాల స్వామి తదితర సభ్యులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లాలో భారీగా పోలీసుల బదిలీలు జిల్లా ఎస్పీ.

**సంగారెడ్డి జూన్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.**



సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న 20 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో 12 మంది పురుషులు, ఎనిమిది మంది మహిళలు కానిస్టేబుల్ ఉన్నారు. బదిలీ అయిన వారు తక్షణమే కేటాయించిన పోలీస్ స్టేషన్లో చేరాలని ఎస్పీ సూచించారు. ఏ విధమైన అవాకులు చెప్పరాకుండా తప్పనిసరిగా వారి వారి స్టేషన్లలో జాయిన్ అయి ఉండాలని లేనిచో వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఎక్కడ చేరిన పోలీస్ డ్యూటీ తప్పనిసరిగా చేయవలసిందేనని క్రమశిక్షణ రైతంగా పోలీసులు డ్యూటీ చేయాలని ఆయన సూచించారు.

## వైద్యం వికటించడం తో చిన్నారి మృతి



**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక,జూన్ 28.**
చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామంలో వైద్యం వికటించి ఓ చిన్నారి మృతి చెందింది.వివరాల్లోకి వెళ్తే.... కిష్టంపేట గ్రామానికి చెందిన కుదూరిక మహాళ ( 8 ) ఈ నెల 19 న తన రెండు కాళ్లకు తేలు కుట్టిందని జోగాపూర్ గ్రామానికి చెందిన ఆర్ ఎం పీ డాక్టర్ సంజీవ్ కు పాప తల్లి దండ్రులు ఫోన్ చేశారు. వెంటనే ఆయన వచ్చి బాలిక రెండు కాళ్లకు రెండు ఇంజెక్షన్లు వేసి "ఏమీ కాదు, త్వరలోనే నయం అవుతుంది" అని చెప్పి వెళ్లి పోయాడు. డాక్టర్ సూచన మేరకు ఆమెను వేములవాడ లోని ఓ ప్రైవేట్ పిల్లల ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి డాక్టర్ ఆమె ఆరోగ్యాన్ని పరిశీలించి, నాడీ వ్యవస్థ బలహీనపడుతున్నట్టు గుర్తించాడు. వెంటనే కరీంనగర్ లో ఏదైనా మెరుగైన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనంతరం చిన్నారి మహాళ ను తల్లి దండ్రులు ప్రతిమ ఆసుపత్రికి తరలించి అక్కడ అడ్మిట్ చేశారు. డాక్టర్లు ఆమెను వెంటిలేటర్ పైన ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆమె ఆరోగ్యం క్షీణించి చివరికి శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై ఆర్.ఎం.పీ డాక్టర్ సంజీవ్ పై ఎస్ఐ జీ. రమేష్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# పుట్ పాత్ వ్యాపారాలు.... ప్రజలకు ఇబ్బందులు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**తెలంగాణ పత్రిక, జూన్ 28 ఖమ్మం స్టాపర్/ కల్లూరు:**
కల్లూరు పట్టణంలో వ్యాపారులు రోడ్లపైకి వస్తున్నాయి దీంతో ప్రజలు పాదాచార్యులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారింది. రోడ్లపైనే వారి షాపులు ముందు స్థలాలను అద్దేకిస్తున్న సంఘటనలు వినిపిస్తున్నాయి. చిరు వ్యాపారులు తమ జీవన భృతి కొరకై షాపుల యజమానులు చిరు వ్యాపారుల నుంచి రోజుకు వంద రూపాయల నుంచి రెండు వందల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. కొన్ని స్థలాలు వ్యాపారాలకు అనుకూలంగా ఉండే వారికి అధిక మొత్తంలో విక్రయిస్తున్నారని అంటున్నారు. దీంతో రోడ్లపై ఎగబాకిన వ్యాపారులను బట్టి పాదాచార్యులకు తిప్పులు తప్పడం లేదు. ఖమ్మం నుంచి రాజమండ్రి రాష్ట్ర రహదారి కావడంతో వాహనాలు రద్దీగా ఉండటం కొన్ని సందర్భాల్లో పాదాచార్యులు సైకిల్, టు వీలర్ తో వచ్చే సందర్భాల్లో ప్రధాన సెంటర్లో పెద్ద వాహనాలు వచ్చినప్పుడు వారి నుండి తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రమాదంలు జరిగిన సంఘటనలు కనపడుతున్నాయి.పుత్ పాత్ దాటి రావడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయముతో పాటు నడిచి వెళ్లే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. గతంలో పలు సందర్భాలలో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు చర్యలు ప్రారంభించగా చిరు వ్యాపారులు ఫుట్ పాత్ దాటి ఆరు అడుగుల వరకు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించండని అధికారులను వేడుకోవటం జరిగింది. అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో మరల యధావిధిగా పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలు దాటితే రోడ్లు కిటకిట లాడుతుంటాయి.ఇటు నూతన బస్టాండ్ నుండి ఎన్ఎస్పి వరకు ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు, పలు వాహనాలు రోడ్లపైనే పార్క్ చేయడంతో ప్రజలు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్లూరులో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లయితే ప్రధాన సెంటర్లో అతి వేగంగా వెళ్తున్న వాహనాలు కూడా నియంత్రించడానికి అవకాశం ఉన్నదని, ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ విషయంపై అధికారులు ఎలా స్పందిస్తారని ప్రజలు అంటున్నారు.







### వాహనదారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు నిలయం

వాహనదారుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు వారు నిర్లక్ష్యం మూలన ప్రమాదాలు జరిగే పరిస్థితి కూడా కనపడుతున్నాయి.షాపుల దగ్గరకు వచ్చినవారు స్థలం లేక పోవటంతో ఒక్కొక్క సందర్భంలో వాహనాలను రోడ్లు పైనే పెట్టడం పరిపాటుగా మారింది. వాహనదారుడు భయము లేని తనం నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన వలన ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. వాహనాలు రద్దీ పెరగడం వలన, దీనికి తోడు ప్రధాన సెంటర్లలో మండలంలో ఉన్న 31 గ్రామ పంచాయతీల నుంచి తమ అవసరాల కొరకు రాకపోకలు కొనసాగించడం జరుగుతుంది.ఈ విధంగా రోడ్లుపై తీవ్ర ఆటంకం కలిగే పరిస్థితి ఉంటుంది. దీనికి తోడు తల్లాడ, తిరువూరు, పెనుబల్లి,మధిర రోడ్డు నందు లోకల్ ఆటోలు ఉండటం వల్ల ప్రధాన సెంటర్లో కొంత ఇబ్బంది కలుగుతుంది. ఏది ఏమైనా ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### ఫుట్ పాత్ లు దాటి రేకుల షెడ్లు

పట్టణంలో వ్యాపార సముదాయము నుంచి ఫుట్ పాత్ దాటి రోడ్డుకు ఆనుకునే విధంగా రేకుల షెడ్లు, బండ్లు ఉండటం వలన రోడ్డు మూసివేయడం కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. గతంలో రోడ్డుపై వెళ్తున్నటువంటి కొంతమంది వ్యక్తులకు వాహనాలు మీదకు వస్తున్న తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన రోడ్డు పక్కన సరైన స్థలం లేకపోవడంతో ప్రమాదం జరిగిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. కానీ రోడ్డు దిగి వెళదామనుకున్న సమయంలో అక్కడ రోడ్డు పక్కనే వ్యాపారం చేసే రకరకాల వ్యాపారాలకు సంబంధించిన వారి వస్తు సామాగ్రి రోడ్డు మీద ఉండటం ఇబ్బందికరంగా మారిన సంఘటన ప్రస్తుతం కనపడుతున్నాయి. ఇప్పటికైనా రోడ్లపై ఉన్న షాపుల సామాన్లు తొలగించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకొని, రోడ్డు క్లియర్ చేస్తే ప్రమాదాలు జరగకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండే అవకాశం కలుగుతుంది. పటిష్టమైన చర్యలు కోసం నిర్లక్ష్యంగా వ్యవహరించే షాప్ యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు చేపట్టినట్లయితే ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంది.

### ప్రజల ఆగ్రహం::

రోడ్లపై ఎగబాగడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్లనే ప్రతి ఒక్కరు బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.
ఇప్పటికైనా అధికారులు సరైన దృష్టి పెట్టీ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధిఖ జూన్ 28 తెలంగాణ పత్రిక**
అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శివాజీ చౌక్ నందు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ ర్యాలీ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని, ప్రతి ఒక్కరు వీటి నిర్మూలనకు సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఎవరైనా 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గత వారం రోజులుగా "నషా ముక్త భారత్" కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అందరి సూచనలు, సహకారాలు స్వాగతిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా బాధితులకు వైద్యసహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల స్థాయిలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువకుల భవిష్యత్తును ఇవి నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రజల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం కలిగించే ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకంగా రూపొందించిన పాటల ద్వారా మాదకద్రవ్యాల హానిని చాటిచెప్పారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి. రామారావు, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డిఆర్డిఓ నాగవర్ధన్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిడిపిఓలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, ఐకెపి మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

- **పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ**
- **చింత వినయ్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు**

**జూన్ 28 (తెలంగాణ పత్రిక) గరిడేపల్లి:**
జులై 7,న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు నిండినందువలన గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ విచ్చేసి మాట్లాడారు సూర్యాపేట జిల్లాలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను నిర్మించి గ్రామాలలో పెద్ద పండుగగా నిర్వహించాలని తెలిపారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాటం ఫలితమే మాదిగ జాతికి గౌరవం తెచ్చిపెట్టడం భారతీయ దేశంలోని ఎక్కడలేని సంక్షేమ పథకాలు ప్రభుత్వాలతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచేలా చేశారని తెలిపారు. ఈ సమావేశం కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గరిడేపల్లి గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడు పిట్ట వెంకటేష్ మాదిగఈ సమావేశంలో పాల్గొన్నవారు లక్షల వేల గొంతుల సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ కోట వీరస్వామి మాదిగ గరిడేపల్లి మండలం ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ గరిడేపల్లి గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా పిట్ట వెంకటేష్ నరసయ్య మాదిగ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా బొజ్జ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా పిట్ట నాగరాజ మైసయ్య, సహాయ కార్యదర్శి కొత్తపల్లి మైసయ్య , కోశాధికారి మచ్చ నరసింహ ( ఆదాం ), సోషల్ మీడియా ఆర్గనైజర్ గా పిట్ట రాజేష్, పిట్ట గురేష్ , కోఆర్డినేటర్ పిట్ట వీరేందర్ నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా మచ్చ హుస్సేన్ గురవయ్య,,కొత్తపల్లి పెద్ద సైదులు,మచ్చ పాపులు సైదులు, నందిపాటి చిన లచ్చయ్య, మచ్చ మట్టయ్య, రెడపంగు సైదులు, మచ్చ గురవయ్య నాగయ్య,, పిట్ట నాగరాజ్ సైదులు, గౌరవ సలహాదారులుగా బుడిగ వెంకన్న, రాయబారపు భార్గవ్, నకిరేకంటి రవి,మచ్చ గురేష్ సైదులు, పిట్ట శ్రీనివాస్%ం%%బక్కయ్య, పిట్ట రామకృష్ణ, మాచర్ల కనకయ్య,మచ్చ నాగార్జున, మచ్చ సురేష్,నంద్రు రాజారత్నం, కమిటీ సభ్యులుగా ఆలంపల్లి శేఖర్ , కొత్తపల్లి పవన్, పిట్ట గోపి%ం%% శ్రీను, మాతంగి ప్రదీప్,నందిపాటి వంశీ, మాచర్ల వీరస్వామి, పిట్ట అనిల్, మచ్చ వేణు, నెమలి శ్రీనాథ్, చందాల సైదులు లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు,యువకులు, మహిళలు,విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్,ఎమ్మార్వో, ఎంపీడీఓ నూతన భవనాల స్థల పరిశీలన.



**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

అనంతగిరి : జూన్ 28 ( తెలంగాణ పత్రిక ) అనంతగిరి మండల కేంద్రంలో 9 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించ బోయే పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ భవనాలకు స్థల పరిశీలన చేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ, ఎమ్మార్వో హిమబిందు, వివిధ హెూదా లో ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, మండల పార్టీ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వెలిశాలలో కామ్రేడ్ గాజర్ల రవి సంస్మరణ సభ

**-విప్లవ వీరులను కన్న తల్లి వెలిశాల**
**-విప్లవ వీరున్ని కోల్పోయిన బహుజన సమాజం**
**- కామ్రేడ్ గాజర్ల రవి ఆశయ సాధన కోసం పాటుపడదాం..సమ సమాజాన్ని నిర్మించుకుందాం**
**-గాజర్ల రవి సంస్మరణ సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్,2 (తెలంగాణ పత్రిక):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఈనెల 18న జరిగిన ఎన్కౌంటర్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా ఆయన సంస్మరణ సభ శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో జరిగింది. ఈ సంస్మరణ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు పాల్గొన్నారు. గాజర్ల రవి కుటుంబ సభ్యులకు, ఆయన సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కు పరామర్శ తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్ లో మృతి చెందడంతో బహుజన సమాజం ఒక విప్లవ వీరున్ని కోల్పోయిందన్నారు. విప్లవ వీరులను కన్నా తల్లిగా వెలిశాల విరాజిల్లుతుందన్నారు. కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఆశయ సాధన కోసం పాటుపడి..సమ సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. ఈ సందర్భంగా శనివారం వెలిశాలలో జరిగిన సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గాజర్ల అభిమానులు,



సానుభూతిపరులు, ప్రజా సంఘాల నేతలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు, దాడి మల్లయ్య యాదవ్, కాసగాని అశోక్ గౌడ్, ఆముదాలపల్లి మల్లేశం, వల్లాల జగన్, టి శోభారాణి, బి ప్రమోద తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేఖరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



హుస్నాబాద్, జూన్ 28 (తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ ఠాకూర్ నర్సింగ్ ఇటీవల హైదరాబాద్ లోని కార్ యాక్సిడెంట్ అయి కాలుకు గాయం కావడంతో విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శించారు. అలాగే తన ఆరోగ్యం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఆ భగవంతుడి దయవల్ల త్వరగా కోలుకోని ప్రజలకు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా మంచి సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి రాయిరెడ్డి రాజారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ సాహెబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు బొజ్జ హరీష్ , బోల్లి శ్రీనివాస్,యూత్,మండల అధ్యక్షుడు గంగ మధుసూదన్ రెడ్డి, మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ కాయిత రాజేందర్ రెడ్డి, బీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి మారపల్లి సుధీర్ కూమార్,మాజీ కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# జ్యోతి రావు ఫూలే బీ.సీ. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ మంచిర్యాల జిల్లాలోనే కొనసాగించాలి

**- మంచిర్యాల కార్పొరేషన్ గర్మిల్ల మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్**

మంచిర్యాల జిల్లా , తెలంగాణ పత్రిక (జిల్లా స్టాఫర్ )జూన్ 28: మంచిర్యాల జిల్లాకు కేటాయించిన జ్యోతి రావు ఫూలే బీ.సీ. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. దీనిని మంచిర్యాల జిల్లాలోనే కొనసాగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం బిజేపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిల్ల మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ అద్వర్యంలో ఇవ్వటం జరిగినది. గర్మిల్ల మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 2023 – 24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట వ్యాప్తంగా 33 నూతన బి. సి. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగా మన జిల్లా మంచిర్యాలకు ఒక రెసిడెన్షియల్ బి.సి.డిగ్రీ కాలేజ్ ని 2023–24 సంవత్సరం అకాడమిక్ లొ కేటాయించడం జరిగింది. కానీ దాన్ని గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. దీంతో ఇక్కడి బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు రెసిడెన్షియల్ డిగ్రీ విద్య అందని ద్రాక్షలా మారింది. అలాగే కొందరు మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు



వేయప్రాయాసాలకు ఓర్చి 150 కిలోమీటర్ల దూరంకి వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని . బిసి విద్యార్తులకు తీవ్రమైన అన్యాయం నష్టం జరుగుతుందని, తల్లి తండ్రులకు ఆర్టిక భారం అవుతుంది, ఈ విషయాన్ని గతంలో మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారు తమరి దృష్టికి తీసుకురడం జరిగినది అని కలెక్టర్ కి విన్నవించడం జరిగినది. విద్యార్తులకు న్యాయం జరిగే వరకు బిజేపి పార్టీ విధ్యార్తులకు అండగా ఉంటుందని ఈ సందర్బంగా తెలియజేయడం



జరిగినది. ఈ కార్యక్రమం లో బిజేపి గర్మిల్ల జోన్ మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ కుమార్, ప్రధాన కార్యధర్శి మేరడికొండ శ్రీనివాస్ , జయరాం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి , రెడ్డి మల్ల అశోక్ , పూదారి రామ్ చందర్ ,కుర్రె చక్రవర్తి, బూర్ల చిరంజీవి,కొండ వెంకటేష్, ఆడెపు కుమారస్వామి,రవీందర్,పొనవేని సదయ్య, కట్కూరి తిరుపతి, బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి ఆర్థిక సాయం అందజేత



**- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**

శివంపేట/తెలంగాణ పత్రిక 28శివంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన మ్యాదరి అరుణ భర్త యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్నందున అతనిక పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అతనికి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి శీను కోదాస్ కుమార్ కృష్ణా శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడి మానవహక్కుల ఉల్లంగనే

**- ఆదివాసుల వద్ద మందు పార్టీలు చేసుకుంటూ, వారి మహిళలపై అత్యాచారయత్నం చేయడమే ఫారెస్ట్ అధికారుల విధి నా???**
**- గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.**
**- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ జూన్ 28,( తెలంగాణ పత్రిక) : పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండలం ఇరవెండి కోసగుంపు, ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాష్టికమైన దుశ్చర్య మానవ హక్కుల ఉల్లంఘన అని బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ అన్నారు. అమాయక గిరిజన ఆదివాసులపై జరిగిన దాష్టికముపై సమాచారం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తమ నాయకులతో కలిసి శనివారం ఇరవెండి కొసగింపు గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఆదివాసులపై జూన్ 20వ తేదీన ఫారెస్ట్ అధికారులు జరిపిన దుశ్చర్యపై అక్కడి గిరిజన ప్రజానీకాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ జీవిస్తున్న గిరిజన మహిళలు బహుజన సమాజ్ పార్టీ నాయకులతో వారిపై జరిగిన దాడిని వివరిస్తూ కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 1950 నుండి రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంగా భారతదేశంలో కొంత భూభాగాన్ని ఆదివాసులకు కేటాయించారని తెలిపారు. ఈ భూభాగంలో ఆదివాసీలు ఏ రాష్ట్రం, ఏ ప్రాంతం నుండి అయినా వారికి అనుకూలమైన ప్రాంతానికి వెళ్లి జీవించే హక్కు రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిందని సూచించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూభాగమంతా గిరిజనులదే అని రాజ్యాంగం



చెబుతుంటే వారి భూమిపై ఫారెస్ట్ అధికారులకు పెత్తనం ఎవరిచ్చారు అని సూటిగా ప్రశ్నించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంగా పరిగణించబడే మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలగు రాష్ట్రాలలో ఎక్కడైనా జీవించే హక్కు రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగం వాళ్లకు కేటాయించిన భూములలో వాళ్లు బ్రతుకుతుంటే హక్కు లేని ఫారెస్ట్ శాఖ వారు వాళ్ళపై భౌతిక దాడికి పాల్పడి ఆదివాసి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అత్యాచారం యత్నం చేయడం దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 21 గురించి వివరిస్తూ ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులపై జులుం చేయుటకు ప్రభుత్వాలకు అధికారం ఎవరిచ్చారని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న అఘాయిత్యాలు సరికావని హెచ్చరిస్తూ.. కచ్చితంగా బహుజన్ సమాజ్ పార్టీ నుంచి గిరిజనుల పట్ల నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. జరిగిన ఘటనపై గిరిజనులకు క్షమాపణలు చెప్పి దాడికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులను శాఖపరమైన చర్యలు చేపట్టకపోగా అమాయక గిరిజనుల చేత అనుకూలమైన తీర్మానాలు వ్రాయించుకోవడంపై ఆయన మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ఐటీడీఏ పీవో, అనంతరం గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాల మేరకు జరగవలసిన పాలనలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆదివాసులపై జరిగిన దాడిని మానవహక్కుల ఉల్లంఘన క్రింద శాఖ పరమైన చర్యలు చేపట్టకపోతే త్వరలోనే గిరిజన ప్రజానీకాన్ని ఏకం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని రాజ్యాంగబద్ధంగా ఆదివాసుల హక్కులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆర్డీవో లాంటి ఉన్నత స్థాయి అధికారులతో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కై ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఒకవేళ కలెక్టర్ స్థాయిలో న్యాయం జరగని పక్షంలో మానవహక్కుల కమిటీ దృష్టికి తీసుకెళ్లి కోర్టుని సైతం ఆశ్రయిస్తామని తెలిపారు. అటవీ ప్రాంతంలో బ్రతికే ఆదివాసులకు బీఎస్పీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరు భయపడరాదని అక్కడున్న ఆదివాసి మహిళలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్ రావు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గుగ్గులోత్ సరోజిని, పినపాక నియోజకవర్గ ఇన్చార్జి భూక్య ముత్యాలు, గౌతమ్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## మరదపూర్వకంగా పోలీసు అధికారులు సన్మానించిన కొండాపూర్ నాయకులు

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 28 సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన %జ,×%, సుమన్ కుమార్, %టా.×%. సోమేశ్వరి ను ఈరోజు మర్యాదపూర్వకంగా కొండాపూర్ పోలీస్ స్టేషన్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కొండాపూర్, సిఐ,ఎస్ఐ .కి శు భాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించి సత్కరించి పూల బోకెను అందజేయడం జరిగింది. ఈరోజు కలిసిన నాయకులు గోప్లారం డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ అండ్ విజిలెన్స్ కమిషన్ మెంబర్, మరియు డి నాగయ్య సంగారెడ్డి జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మెంబర్, మరియు దళిత బహుజన నాయకులు కొండాపూర్ ప్రవీణ్, మారేపల్లి నర్సింలు, మారేపల్లి కుమార్, డి సుధాకర్, డీ విజయ్ కుమార్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించినారు.



## మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకిన కుటుంబం... ఒకరి మృతి

తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకి ఒక కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. శనివారం జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, దంపతులు తమ ఇద్దరు కుమార్తెలతో కలిసి కోర్టు భవనం పైకి చేరుకొని, అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ దుర్ఘటనలో భార్య మృతి చెందగా, భర్త మరియు ఇద్దరు కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులను దౌలతాబాద్ గ్రామ వాసులుగా గుర్తించారు. పోలీసులు ఘటనా

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

**- ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం..**
**- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం..**
**- టేకుమట్ల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రూ.230 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 28 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే సీఎం ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండలం



అంకుషాపురం గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.230 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు ప్రయోగశాల గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారంతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని పట్టుదలతో చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## కాలువ నిర్మించి రైతుల భూములను కాపాడండి..!



**- సిద్దిపేట ఆర్డీఓకు వినతిపత్రం అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 28 (తెలంగాణ పత్రిక):రంగనాయక సాగర్ క్రింది నుండి ఊరుతున్న నీరు పెద్దకోడూరు చెరువుల గుండా చిన్నకోడూర్ బ్రాహ్మణుల చెరువు మీదుగా అమ్మకుంట్ల చెరువు ద్వారా ఇబ్రహీంనగర్ చెరువు వరకు మత్తడి నీరు పోయే కాలువలు పూడ్చివేతకు గురై దాదాపు 500 ఎకరాలకు సాగు లేకుండా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు,అన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఈ ఈ గోపాలకృష్ణ ను కలవడంతో వెంటనే స్పందించి డిఈఈ రాజమల్లు కాలువను పరిశీలించారు. ఈమేరకు శనివారం సిద్దిపేట ఆర్డీఓను కలిసి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట ఆర్డీవో పై విషయంపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి శ్రీకాంత్ , జంగిడి బిక్షపతి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

**- సేవలను మరింత విస్తృత పరచాలి**
**- లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజారెడ్డి**

రాయికల్ జూన్ 28(తెలంగాణ ప్రతిక):నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 13వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. 2024 -25 సంవత్సరంలో చేపట్టిన 83 సేవా కార్యక్రమాల జాబితాను అధ్యక్షులు మచ్చ శేఖర్ సమావేశంలో వివరించి రానున్న నూతన కార్యవర్గానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ గుంటుక సురేష్ హాజరై 2025 -26 సంవత్సర నూతన అధ్యక్షులుగా కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,ఎర్ర సుమన్,జి ఎస్టి కోఆర్డినేటర్ బొమ్మకంటి నవీన్,జి ఏంటి కోఆర్డినేటర్ వాసం ప్రసాద్,జి ఎల్ టి కోఆర్డినేటర్ పారిపెల్లి శివప్రసాద్ లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో



ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు. శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ



కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,జోన్ చైర్పర్సన్ ప్రకాష్,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,ప్రోగ్రాం చైర్మన్ బత్తిని భూమయ్య,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్,కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ అధ్యక్షులు గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్,కొమ్ముల ఆదిరెడ్డి,ఎం జె ఎఫ్ ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు కట్కం కళ్యాణ్, కొయ్యేడి మహిపాల్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనీల్, సుధావేణి మురళి గౌడ్,సామల్ల గోపాల్, కనపర్తి శ్రీనివాస్, మండల్ శ్రీనివాస్,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్,మోర రామ్మూర్తి,శ్రీ గద్దె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడెలను దొంగతనం చేసిన ముగ్గురు నిందితుల అరెస్టు..



**- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**

వీణవంక ప్రతినిధి, జూన్ 28( తెలంగాణ పత్రిక).వీణవంక మండల పరిధిలోని వల్బపూర్ గ్రామం లో బావు రవి వ్యవసాయ భూమి వద్ద గల దొడ్డి లోని కోడె లాగేల ను తేదీ 19 జూన్ 2025 న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని, బావు రవి వీణవంక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్ఐ, ఏఎస్ఐ ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ దినేష్, రఘుపతి లను ఒక బృందంగా ఏర్పాటు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి దర్యాప్తులో భాగంగా 27 జూన్ శుక్రవారం రోజున ముగ్గురు నిందితులైన తడిగొప్పుల అజయ్,మిడిదొడ్డి అభిలాష్, ఒక మైనర్ బాలున్ని పట్టుకున్నారు. రైతు బావు రవికి కోడె లాగేలను అప్పగించినారు. ఈ ముగ్గురు నిందితులను ఎస్ఐ ఆవుల తిరుపతి అరెస్టు చేసినట్టు తెలిపారు.

# ఫోర్త్ ఎస్టేట్‌పై ఫ్యాక్షన్ దాడి..

**- మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ శ్రేణుల దాడి**
**- తెలంగాణ జర్నలిస్టు సంఘాల తీవ్ర ఖండన**
**- ఫోన్ వినిపింపుల వార్తలపై కక్షతో దాడి**
**-దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, జర్నలిస్టుల సంఘాల నాయకు రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డి.**
**- ప్రజాస్వామ్యంపై ముప్పుగా అభివర్ణించిన విలేకరులు**

షాద్ నగర్. జూన్ 28(తెలంగాణ పత్రిక)తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా సంచలనం సృష్టించిన ఫోన్ వినిపింపుల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చిందన్న కక్షతో, బీఆర్ఎస్ కార్యకర్తలు హైదరాబాద్‌లోని ప్రముఖ మీడియా సంస్థ మహా న్యూస్ కార్యాలయంపై దాడికి పాల్పడిన చర్యను తెలంగాణ జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఇది ఒక మీడియా సంస్థపై కాదు.. సమాజానికి మేలుచేసే నాలుగో పాలకాంగం ఫోర్త్ ఎస్టేట్ పట్ల చేసిన నేరమేనని వ్యాఖ్యానించాయి. ఈ ఘటన జర్నలిస్టు సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోందని, విలేకరుల గొంతు నొక్కే కుట్రగా అభివర్ణించాయి. వార్తలు అప్రతిష్ఠ కలిగించాయన్న కోపంతో మీడియా సంస్థపై దాడికి దిగడమంటే ప్రజాస్వామ్యంపై విధిస్తున్న ముప్పుగా భావించాలి. నిజాలను ప్రజల ముందు పెట్టడమే మీడియా ధర్మం. అది ఎవరికైనా నచ్చకపోతే చట్టబద్ధంగా స్పందించవచ్చు. కానీ అలా కాకుండా విలేకరుల పనితీరును అణచివేయడానికి మార్గాలు ఎంచుకోవడం అనైతికం. జర్నలిస్టులు ప్రజల తరఫున








ప్రశ్నించే వాణి. అలాంటి వాణిపై దాడికి పాల్పడడం అసహన రాజకీయాలనూ, ఆత్మవిశ్వాస రాహిత్యాన్నీ చూపిస్తున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మహా న్యూస్ సంస్థ తమ పాత్రను నిబద్ధతతో నిర్వహించిందని, ఫోన్ వినిపింపు వ్యవహారాన్ని సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లిందని చెప్పారు. అటువంటి సంస్థపై దాడికి దిగడమంటే.. అప్రజాస్వామిక ధోరణికే పరాకాష్ట అని ఆరోపించారు. షాద్‌నగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, మీడియా సంస్థలపై దాడులు జరగడం తీవ్రంగా కలిచివేస్తోందని, ఇది జర్నలిస్టులపై కాకుండా సమగ్రంగా ప్రజలపై జరగడం వంటిదన్నారు. ప్రజలకి సమాచారం అందించే మీడియా వ్యవస్థను అణచివేయాలనే ఉద్దేశంతో ఈ దాడులు జరుగుతున్నాయని, ఇవి గౌరవించదగిన వ్యవస్థపై భయానక దాడులని స్పష్టం చేశారు. నిజాన్ని చెప్పినందుకే శిక్షిస్తున్నట్టుగా వ్యవహరించడం అన్యాయమన్నారు. మహా న్యూస్ ఛానెల్ కార్యాలయం మీద దాడిని సీనియర్ జర్నలిస్టు నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛ అనేది అత్యంత ప్రధానమైన హక్కు. అలాంటి హక్కును అణచివేయాలనే ప్రయత్నం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడినవారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరులపై, మీడియా కార్యాలయాలపై దాడులను సహించేది లేదని, ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఈ నేపథ్యంలో, అన్ని మీడియా సంస్థలు, విలేకరులు ఒకటిగా రావాలని, ఇలా జరగకుండా నిరసనల ద్వారా ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం పంపాలని పత్రికా వర్గాలు పిలుపునిస్తున్నాయి. ఈ సంఘటన ద్వారా ఏదైనా స్పష్టంగా చెప్పాలంటే%% ప్రజల వాణిపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై తూటా విసిరినట్లేనని గుర్తుంచుకోవాలి.

## నూతన వస్త్ర, పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్ బాబు..



వీణవంక ప్రతినిధి, జూన్ 28( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం చల్లూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం కుమారస్వామి మనవరాలు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్,సతీష్,కార్తీక్, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, షాబుద్దీన్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా పేదలకు ఆర్థిక చేయూత...

**- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ టౌన్, జూన్ 28(తెలంగాణ పత్రిక)పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 16 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, మానకొండూర్ మండలానికి ఇప్పటి వరకు 1324 మందికి 3.45 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. కాగా, 16వ విడతలో ఇప్పుడు మండలానికి చెందిన 151 మందికి 43లక్షల 49 వేల రూపాయలు మంజూరు కాగా, చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందించినట్లు ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలంలో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలు మంజూరు కావడానికి చాలా కాలం పట్టేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియ వేగవంతం చేశామని ఆయన వివరించారు. ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోండ్ర సురేశ్, బుర్ర శ్రీకాంత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, కనకం



కుమార్, ఎండీ ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గుడాల మహేందర్, మడుపు ప్రేమ్ కుమార్, బాబురావు, చిరంజీవి, బొంగోని సునిల్ గౌడ్,తాళ్లపల్లి నరేశ్, బాకారపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన రికార్డు సొంతం చేసుకున్న స్మృతి మంధాన

భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్, కెప్టెన్ స్మృతి మంధాన క్రికెట్ చరిత్రలో తనకంటూ ఓ సువర్ణాధ్యాయాన్ని లిఖించుకుంది. శనివారం ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో అద్భుత శతకంతో చెలరేగిన ఆమె, అంతర్జాతీయ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో (టెస్టు, వన్డే, టీ20) సెంచరీలు నమోదు చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా అరుదైన రికార్డును సొంతం చేసుకుంది.

# పోలీస్ కళాబృందం చే అవగాహన సదస్సు



**- సైబర్ నేరాలలు, సామాజిక అంశాలపై**
**- స్థానిక ఎస్సై ఎస్. రాజారాం**

కామారెడ్డి, జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం, రామారెడ్డిమండల కేంద్రంలో శనివారం సబ్ఇన్స్పెక్టర్ ఎస్.రాజారాం,ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం రామారెడ్డి హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 8712686094,సైబర్ నేరాల పట్ల అవగాహన రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లల పై జరిగే నేరాలపట్ల బరోసా షిటీం అవగాహన కల్పించడం జరిగింది.టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ మానవ అక్రమ రవాణా జరుగుతున్నా నేరాల పట్ల పిసి.రాజేందర్ అవగాహన కల్పించారు.పై మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో డయల్ 100 కు సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగం,సామాజిక అంశముల పైన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి,యు.శేషారావు లు పాటల, మాటల ద్వారా వారికి అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించి కార్యక్రమం విజయవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది ఎస్సై రాజారాం తదితరులు పాల్గొన్నారు

# బడిలో మూత్రశాలలు నిర్మించండి



బోథ్, జూన్ 28,తెలంగాణ పత్రిక బోథ్ మండల లో కురుస్తున్న వర్షాల కారణంగా బోథ్ మండల పరిషత్ ప్రాథమిక (బాలికల ) పాఠశాలలో గ్రౌండ్ బురద మయంగా మారి విద్యార్థినిలు తీవ్ర ఇబ్బుందులను ఎదురు కుంటున్నారని సామజిక కార్యకర్త వెంకటేష్ అన్నారు. ఈ సందర్బంగా వారు మాటలుడుతు కాంపౌండ్ వాల్ లేక ఈ ప్రాంతం లో రాత్రి తాగుబోతుల కు అడ్డా గా మారి ప్రతీ ఉదయం సిగరెట్, బీడీ పీకలు, కళ్ళు సీసాలు దర్శనం ఇస్తున్నాయని, మూత్ర శాలలు, మరుగుదోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటం తో తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారని అన్నారు. పిచ్చి మొక్కలు, గడ్డీ సమస్య వల్ల పిల్లలు అభద్రత భావానికి గురి ఐ భయపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడి బాట కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయులు అందరూ తీవ్రంగా కృషి చేసి 50 (చదువు మానేసిన, ఇతర ప్రయివేట్ పాఠశాలలా నుండి )విద్యార్థులను ఈ బడిలో చేర్పించారు ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 147 కు చేరింది. పై విషయాలను, సీజనల్ వ్యాధుల గూర్చి ఎంపీడీఓ రమేష్, ఈఓ అంజయ్య ల ధృష్టి కి తీసుకెళ్లగా ఈఓ అంజయ్య సందర్శించి నీటి నిల్వ లేకుండా గడ్డి మందు కొట్టిస్థానని అలాగే పాఠశాల చుట్టూ తాత్కాలీకంగా ఫెన్సింగ్ వేయిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# నకిలీ విత్తనాలు మరియు ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఏడిఏ మిలింద్ కుమార్**

వాంకిడి 28 (తెలంగాణ పత్రిక):- మండల కేంద్రంలోని విత్తనాల మరియు ఎరువుల దుకాణదారులు మండల రైతులకు నాణ్యమైన పరిశ్రమ విత్తనాలు విక్రయించాలి. నకిలీ విత్తనాలు మరియు ఎరువులను అధిక ధరకు విక్రయించరాదని, విక్రయిస్తే సంబంధిత విత్తనాల దుకాణదారు లపై కఠిన చర్యలు తప్పవని ఏ.డి.ఏ మిలింద్ కుమార్ గారు హెచ్చరించారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో వాంకిడి మండల వ్యవసాయ అధికారితో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని విత్తన డీలర్లకు దుకాణ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏ.ఈ.వోలు , విత్తనాల డీలర్లు, విత్తన ఎరువుల దుకాణాల నిర్వహకులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి.**

ఇల్లంతకుంట జూన్ 28 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలకేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయి నిరుపేదలకు అందడం లేదని. నిరుపేదలను వదిలి ఇళ్లు,బిల్డింగ్ లు, వ్యవసాయ స్థలాలు ,ఉద్యోగాలు ఉన్న వారికి కూడా చాలా మందికి అందించారు అలాంటి వారికి కాకుండా నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని రసమయి బాలకిషన్ ధర్నా చేపడితే అసలు విషయం బయట పడితే ఇబ్బంది అవుతుంది అని అక్కడ ధర్నా చేపట్టే ప్రాంతానికి కొంతమంది నాయకులు అల్లరి మూకలను వెనుకేసుకొని వారి వ్యవహారం బయటకు రాకుండా అక్క బిఆర్ఎస్ పార్టీధర్నా చేయకుండా చేయాలని చూసారు. తర్వాత అక్కడ విజయవంతంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ చేపట్టిన ధర్నా విజయవంతం కావడంతో కంగుతిన్న కాంగ్రెసు పార్టీ నాయకులు మళ్ళీ గ్రామాలలో ఉన్న కొంతమంది అసలు లబ్ది దారులను రెచ్చ గొట్టి మండలకేంద్రాలకు తీసుకు వచ్చి మాట్లాడించారు. ఇందిరమ్మ కమిటీలు స్వంత లాభాల కోసం చేసిన మోసం గురించి, అవినీతి గురించి, మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా, లబ్ధిదారులను తీసుకొచ్చి వారితో



మాట్లాడించి ఏదో చేయాలనుకున్నారు. మేము ఏం చెబుతున్నాం మీరు చెప్పినట్టు నిరుపేదలు 40 మంది ఉన్నారు అంటే మిగతా వారు అందరూ నిరుపేదలు కాదన్నట్టేనాఇల్లంతకుంట మండలం లో కేటాయించిన 800 ఇండ్లలో జరిగిన పొరపాటు గురించే మాట్లాడుతున్న గ్రామాల వారిగా ఇంకా మిగిలిన నిరుపేదలు చాలా మంది ఉన్నారు వారికి ఎందుకు ఇల్లు ఇవ్వడం లేదు అని అడుగుతున్నాము. దానికి సమాధానం చెప్పండి అంటే ఓ 40 మంది లబ్ది దారులను తీసుకొచ్చారు. మా పార్టీ నుండి వెళ్లిన నాయకులు మాట్లాడుతూ గతంలో ఇండ్లు ఇవ్వలేదు అంటున్నారు కదా ఇల్లంతకుంట మండలంలో పొత్తూరు, కందుకట్కూర్,ఓగులపూర్,ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్ గ్రామాలలో డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఏ పార్టీ లతో సంబంధం లేకుండా అందజేసినం కదా. ..ఇంకా కొన్ని ఇవ్వాల్సి ఉండే ఇవ్వలేక పోయాము. ఇండ్లు పూర్తిగా ఇవ్వలేమనే ప్రజలు మీరు ఇచ్చిన 420దొంగ వాగ్దానాలు, 6గ్యారంటీలు నమ్మి మీకు అధికారం ఇచ్చారు. అలాంటప్పుడు మీరు అర్హులైన వార%శీ%దరికి ఇవ్వాలికదా అది ఇవ్వకుండా ప్రతిపక్షం ప్రశ్నిస్తే ఆ కార్యక్రమాలకు అడ్డుపడటం ఎందుకు? ఇల్లంతకుంట మండల కేంద్రంలో40మంది లబ్ధిదారులను తీసుకొచ్చి మాట్లాడిచారు కదా నిజమైన అర్హులు ఎంతమంది నిరుపేదలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారో బిఆర్ఎస్ పార్టీ తరుపున పిలుపునిచ్చి ఎమ్మార్వోకార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి చూపించ మంటారా? ఇకముందైనా ఇలాంటి పిచ్చి కార్యక్రమాలు మానుకొని చేసిన పొరపాటు దిద్దుకొని అసలైన నిరుపేదలందరికీ మాత్రమే ఇళ్ళు కేటాయించాలని లేని పక్షంలో మండల ఇళ్ళు లేని నిరుపేద కుటుంబాల పక్షాన పోరాడి వారికి ఇండ్లు ఇచ్చే వరకు వారి వెంట ఉండి మండల బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్,మాజీ ఎంపీటీసీ లు గొట్టిపర్తి పర్శరాములు,సావనపల్లి వనజ -అనిల్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, సీనియర్ నాయకులు రాగటి రమేష్, గుర్రం తిరుపతి రెడ్డి, బుర్ర దేవయ్య ,రాగటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక ప్రగతికి పునాది వేసిన రాజనీతిజ్ఞుడు పి.వి.

**- సొంత భూములు పేదలకు పంచిపెట్టి భూసంస్కరణలు ప్రవేశపెట్టిన మహానేత**
**- పీవీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

హుస్నాబాద్, జూన్ 8 (తెలంగాణ పత్రిక)భారతరత్న, ప్రధానమంత్రి పదవిని చేపట్టిన ఏకైక తెలుగు తేజం, మన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పి.వి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ నిరాడంబర జీవితానికి, రాజనీతికి నిలువెత్తు నిదర్శనం దివంగత పీవీ నరసింహారావు అన్నారు.ఆ మహానుభావుడు దేశానికి చేసిన సేవల గురించి ఈరోజు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పీవీ రాజకీయవేత్త మాత్మే



కాదు.బహుభాషావేత్త, కవి, రచయిత, జర్నలిస్టు, అనువాదకుడిగా అపార జ్ఞానం సంపాదించిన మహోన్నతుడు పీవీఅని, తన భూములను పేదలకు పంచి ఉమ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలకు బీజం వేసిన భూదాత. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రధానిగా పీవీ చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు.కాకతీయ పత్రికలో జర్నలిస్టుగా పీవీ తన జీవిత ప్రస్తానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. మంత్రిగా, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రి వరకు అనేక ఉన్నత పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు. భారత దేశంలో రాజకీయాల్లో అపర చాణక్యుడు అనగానే సామాన్య ప్రజలకు కూడా గుర్తుకొచ్చే పేరు పీవీదేనని చెప్పారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలిపేందుకు జరిగిన 'తెలంగాణ విమోచన ఉద్యమం'లో కీలక పాత్ర వహించి అఖండ భారతావని కోసం క్రుషి చేసిన మహనీయుడు మన పీవీ...తెలుగు దనానికే ఠీవీ అన్నారు. హంగు, ఆర్భాటాలు లేని సాదా సీదా నేతఅని.. ఎదిగే కొద్దీ ఒదిగి ఉంటూ దేశానికి ఆదర్శంగా నిలిచిన నాయకుడని ఆయన అన్నారు.

# ప్రవేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు

**- మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు**
**-ఫీజులు, పాఠ్యపుస్తకాల పేరుతో అధిక దోపిడి**
**- నిబంధనలను ఉల్లంఘిస్తే నిర్వాహకులపై కొరడా... ఎంఈఓ**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 28: మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్ట రాజ్యాంగ... స్కూల్ యాజమాన్యం పాఠశాలలోనేయూనిఫామ్ పాఠ్య పుస్తకాలను కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టడంతో పాటు కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయన్న ఆరోపనలు బలంగా వినిపిస్తున్నాయి.వెంటనే స్పందించిన మండల విద్యాధికారి పట్టణంలో శనివారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు జిల్లా విద్యా శాఖ నుంచి పొందిన అనుమతుల మేరకు పాఠశాలను నిర్వహిస్తూ విద్యా బోధన కొనసాగించాలని వ్యాపారంగా మార్చి అడ్డగోలుగా ఫీజులు దండుకోవద్దని పిల్లల తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు.నవజ్యోతి, సంస్కృతి, లిటిల్ రాకెట్ పాఠశాలలను తనిఖీలు చేశారు...నోటీస్ బోర్డ్ లపై స్కూల్ ఫీజుల పరిశీలించారు... బస్సుల ఫిట్నెస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అడ్మిషన్ పొందిన పాఠశాలలోనే నోట్ బుక్స్ పుస్తకాలు అన్ని కొనాలని యజమాన్యం ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. నిబంధనలు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేసిన బుక్స్ అమ్మిన కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.





# పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**
**- అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 28 (తెలంగాణ పత్రిక) శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని






సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రుచిత కు విలేకరుల ఘన సన్మానం

బోథ్, జూన్ 28,తెలంగాణ పత్రిక ఇటీవల విడుదలైన లాసెట్ లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఎల్కుచి రుచితకు శనివారం బోథ్ ప్రెస్ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాసెట్ లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం మన బోథ్ గ్రామానికే కాదు మన జిల్లాకే గర్వకారణమన్నారు. కోచింగ్ లేకుండా మొదటిసారే ప్రథమ స్థానం సాధించటం రుతికకు సాటి మరెవ్వరు లేరన్నారు.ఆమెను స్పూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకుసాగాలని కోరారు.




Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## శ్రీరాములపల్లి గ్రామంలో హరి హర ఆగ్రో ఇండస్ట్రీస్ అమృత ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులు తనిఖీ



కొడిమ్యాల జూన్ 28. తెలంగాణ పత్రిక కొడిమ్యాల్ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో గల శ్రీ హరి హర ఆగ్రో ఇండస్ట్రీస్ మరియు శ్రీ అమృత ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులు ఈరోజు అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది ఇట్టి మిల్లులు రవి సీజన్ 23-24 కి సంబంధించి ప్రభుత్వానికి చెల్లంచవలసిన సిఎంఆర్ గడువు తేదీ లోపల చెల్లించుటకు ఆదేశించినైనది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వారి వెంట డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్ డిటిసిఎస్ మల్యాల శ్రీ కట్ట విష్ణు, స్వామి ఫుడ్ ఇన్స్పెక్టర్ మరియు గిర్ధవర్ కొడిమ్యాల ఆర్ ఐ.కరుణాకర్ ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం సిపిఐ.



సంగారెడ్డి జోన్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతి మాణిక్యం. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ అన్నారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వైఖరి రాజ్యాంగ పూర్తికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ట్వంటీ సంస్థలు ఒక కుల మతాలకు విభేదాలు పెట్టి అందరికీ మోసపూరితమైన సందేశాన్ని పంపుతున్నాయని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విషయంలోనూ బిజెపి అంటేనే మతతత్వ పార్టీగా మీరు పొందిన పార్టీ అని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలు అలాంటి పార్టీలను ప్రోత్సహిస్తే మతం పేరుతో రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా ఆర్ఎస్ఎస్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జయరాజ్, కార్యవర్గ సభ్యులు మాణిక్యం పాల్గొన్నారు.

## బస్సును పునరుద్ధరించండి ప్రభో..!



**- డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేసిన నందిగామ మండల విద్యార్థులు, గ్రామ ప్రజలు**

రంగారెడ్డి, జూన్ 28 (తెలంగాణ పత్రిక)"మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి మహా ప్రభో!" అంటూ నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ, బండోనిగూడా, బుగ్గోనిగూడ, అంతిరెడ్డిగూడ, చేగురు గ్రామాల యువకులు మరియు గ్రామ ప్రజలు కలిసి షాద్‌నగర్ ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు.వారు మీడియాకు ఇచ్చిన వివరాల ప్రకారం, కాలేజీ, పనులు, ఆసుపత్రులకే కాకుండా, అత్యవసర సమయంలో కూడా వాహన సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల మధ్యనూ, షాద్‌నగర్ వంటి పట్టణాలకూ కనీస బస్సు సర్వీసు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ ఉష స్పందిస్తూ, "మీ సమస్యలను అర్థం చేసుకున్నాను. మా స్థాయిలో పూర్తి సహాయంతో డిపో సిబ్బందిని సంప్రదించి బస్సు సౌకర్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటాము," అని హామీ ఇచ్చినట్లు గ్రామ యువ నాయకులు తెలిపారు.

# నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం





కరీంనగర్ టౌన్, జూన్ 28(తెలంగాణ పత్రిక) కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై, అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారురికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు."డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారుగంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై, అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ నిర్వహణలో మనము చేసిన సేవలే గుర్తింపునిస్తాయి..

**- ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి...**

**- మండల విద్యాధికారి ఎన్ శంకర్**



సదాశివపేట, జూన్ 28,( తెలంగాణ పత్రిక )ఉద్యోగ నిర్వహణలో మనము చేసిన గుర్తింపునిస్తాయని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మండల విద్యాధికారి ఎన్ శంకర్ రిటైర్డ్ విద్యాధికా రెడ్డి అంజయ్యలు అన్నారు. శనివారం నాడు నంది కంది జిల్లా పరిషత్ ఎస్ఏసోషల్స్టడీస్ఉపాధ్యాయులుశ్రీమతిఅయ్యవారి ప్రభావతి విజయ్ కుమార్. ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎన్.శంకర్ రిటైర్డ్ మండల విద్యాధికారి, డి అంజయ్య మరియు విశిష్ట అతిథులు హాజరై ఆమెను శాల్వా పూల దండలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రభావతి మేడం ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరి 41 సంవత్సరాలు సేవలందించడం జరిగిందని నంది కంది పాఠశాలలో ఏడు సంవత్సరాల విధి నిర్వహణలో మంచి సేవలు అందించడం జరిగిందని. విధి నిర్వహణ చేసిన గుర్తింపుని ఇస్తాయన్నారు. పదవి విరమణ అనంతరం శేష జీవితమంతా కుటుంబ సభ్యులతో ఆయువు ఆరోగ్యాలతో గడపాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు రాజశ్రీ. కృష్ణయ్య. కృష్ణయ్య జే బసవయ్య. సుజాత. కృష్ణారెడ్డి. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ పరిధిలో రోడ్డుకు అడ్డంగా ఇంటి నిర్మాణం

**- కాలనీవాసుల మొరను పట్టించుకోని నాయకులు అధికారులు**





కామారెడ్డి, జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం పక్కన గల 30 పీట్ల రోడ్డులో మల్యాల శ్రీకాంత్ అనే వ్యక్తి 30 పిట్ల రోడ్డుపైన ఇల్లు నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 ఫీట్ల రోడ్లలో అటు ఇటు సైడు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నామని,30 పిట్ల నడిరోడ్డు పైన ఇల్లు నిర్మించడం ఏంటి అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనిపైన పట్టణ టిపిఓను అడుగుతే అతనికి ప్లాట్ సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నాయని అందుకే ఇల్లు నిర్మించుకోవడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగిందని అంటున్నాడని తెలిపారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ గారికి తెలియచేయడం జరిగిందని, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అయినా కూడా మల్యాల శ్రీకాంత్ ఇల్లు నిర్మించడం ఆపడం లేదని, 30 పిట్ల రోడ్లలో ఇల్లు నిర్మించుకుంటే కాలాన్నివాసులు ఎక్కడినుండి నడవాలని, శ్రీ కాలభైరవ స్వామి వారి దేవాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే పైన విద్యుత్ తీగలు ఉన్నాయి, అలా ఉంటే పర్మిషన్ కూడా ఇవ్వద్దు కానీ, కరెంటు మీటర్కు పర్మిషన్ ఇచ్చారని, అందుకే అతను నడిరోడు పైన బోరు వేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడికి వచ్చి ఇల్లు నిర్మిస్తున్న విధానాన్ని చూసి వెంటనే నిర్మిస్తున్నటువంటి ఇల్లును నిలిపివేయాలని కోరారు. ముఖ్యంగా చెప్పాలంటే ఈ ఇంటి నిర్మాణాన్ని ఇందిరమ్మ పథకంలో అధికారులు ఓకే చేశారని, ఇందిరమ్మ పథకం కిందనే ఇల్లును నిర్మిస్తున్నారని కాలానివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే , ప్రభుత్వ సలహాదారు స్పందించి, నడిరోడ్డు పైన ఇంటిని నిర్మిస్తున్న ఇల్లును నిలిపివేయాలని కోరారు.

## మోను ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**




కామారెడ్డి , జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితం బోధించారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలు చేయించారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సాధించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు %౮% ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్స్ కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరి విద్యా ర్థులు స్కూల్ యూనిఫామ్ ధరించాలని సూచించారు.

## ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్ ప్రతినిధి జూన్:28 ( తెలంగాణ దినపత్రిక )సీజనల్ వ్యాధుల విషయంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలో ఆయన విస్తృతంగా పర్యటించి, వివిధ వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బాధ్యతతో మెలిగి, పరిసరాల పరిశుభ్రతకు మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నివారణకు కీలకమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించే దిశగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని చెప్పారు. 'ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ లక్ష్యం' వైన్ షాపుల నుండి ప్రారంభం అవ్వాలని పేర్కొన్నారు. వైన్ షాపుల యాజమాన్యం షాప్ ముందు ప్లాస్టిక్ వేస్తే రూ. 5000 జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. నర్సాపూర్ను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంలో ప్రజలు, అధికారులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్, మానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఆస్ఐ ఫైజల్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడవల్లి బ్రిడ్జి కింద అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి



కామారెడ్డి, జూన్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఒంటి సగభాగం నిండా టాటూ బొమ్మలు ఉన్న ఒక యువకుడిని మూడు నాలుగు రోజుల క్రితం ఎక్కడో హత్య చేసి, కూడవెల్లి వాగు బ్రిడ్జి కింద పడేసి వెళ్లి ఉంటారన్న అనుమానాన్ని గ్రామస్తులు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామ శివారులో శనివారం తీవ్ర కలకలం రేపింది. సుమారు 30 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని ఆకారం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జి కింద గుర్తించారు. అయితే మృతదేహం ఎక్కడికక్కడ ఉబ్బిపోయింది. దుర్వాసన వస్తుండడంతో డెడ్ బాడీ చుట్టూ ఈగలువాలాయి. నీలిరంగు జిన్ పాయింటు, నలుపు రంగు షర్ట్, చెవులకు పోగులు, రెండు చేతుల మట్టలపై టాటూలు, ఎడమ చేతి మట్టపై త్రిశూలం, సతీష్ అనే పేరు, కుడి చేతి మట్టపై ప్రభాస్ అనే టాటూ బొమ్మలు వేసి ఉన్నాయి. ఆచూకీ ఏమైనా తెలిస్తే, భిక్కనూరు సీ ఐ సంపత్ కుమార్ (8712686153), బీబీపేట ఎస్ ఐ ప్రభాకర్ (8712686157)లకు సమాచారం అందించాలని కోరారు

## సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ సెర్మనీ




సదాశివపేట, జూన్ 28, (తెలంగాణ పత్రిక) సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ శర్మని 2025 -2026 విద్యా సంవత్సరంలో హెడ్ గర్ల్ , హెడ్ బాయ్ ని ఎంచుకోవడం జరిగింది. హెడ్ గర్ల్ గా %వీ%. హర్ష శ్రీ, హెడ్ బాయి గా %లా%. ఆర్యన్ శ్రేయస్ నీ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ సంజీవ్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే న్యాయకత్వ లక్షణాలను తెలుసుకొని నాయకుడిగా ఉన్నప్పుడు ఎలాంటి బాధ్యతలు చేపట్టాలి ఏ విధంగా బాధ్యతగా ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల చైర్మన్ ఈ అంతోని రెడ్డి మాట్లాడుతూ నాయకుడు అనేవారు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు తగిన పరిష్కారాన్ని చేకూర్చాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సదాశివపేట సీఐ వెంకటేష్ మరియు సిఐ డేనియల్ మరికొందరు పోలీస్ బృందం హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సబితా డానియల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలే టార్గెట్ గా-అక్రమ వడ్డీ వ్యాపారస్తులు

**- వడ్డీకి డబ్బులు బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లు- చట్టరీత్యా నేరం**

**- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 28:జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టీ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ



వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు,చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మద్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు.అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు.ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టీ డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్కు సమాచారం అందించాలనీ కోరారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు....

**-గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం**

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**-మంచాల మండలంలో రూ 171.50 కోట్లతో పలుఅభివృద్ధి పనులు ప్రారంభ**

మంచాల జూన్ 28 (తెలంగాణ పత్రిక ):-గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి పరచడమే ప్రభుత్వం ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం రోజున మంచాల మండలంలోని నోముల మంచాల ఎల్లమ్మతండా సత్తితండా ఆంబోత్ తండా లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు.గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు,దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు.రాబోయే రోజుల్లో



నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,గుండెమోని జయమ్మమల్లేష్,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి,బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్,వింజమూరి ప్రేమాకర్ రెడ్డి,ఎడమ



నరేందర్ రెడ్డి,పల్లాటి జయానందం,జెనిగ వెంకటేష్ యాదవ్,వేణుగోపాల్ రావు,పంది రమేష్,మిద్దె శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్ నాయక్,మోతీరామ్ నాయక్,రాంచందర్,కావలి శ్రీనివాస్,రాందాస్ నాయక్,పెర్క మూర్తి,గోరె వీరేష్ గౌడ్,జిలమోని సత్తయ్య,కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,మండల అధ్యక్షులు రావుల రాఘవ,ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు మంతని శివ యాదవ్,దండేటికార్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి..

పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్ సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 28నిర్మాణంలో ఉన్న తాగునీటి పథకాలు వేగంగా పూర్తి చేయాలి ప్రభుత్వ గురుకుల పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల కు తాగునీటి సరఫరా చేయాలి నీటిపారుదలశాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ శాఖల అధికారులతోకలెక్టర్ సమీక్ష జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా , అన్ని ఆవాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లాలోని మంజీరా బ్యారేజీ, సింగూర్ ప్రాజెక్టు నుండి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ కు సరఫరా అవుతున్న తాగునీటి వివరాలను, మంజీరా బ్యారేజ్ పరిస్థితి , నారింజ వాగు , సింగూర్ పరివాహక ప్రాంతం, వివరాలు, నూతనంగా చేపట్టిన చెరువుల కుంటల నిర్మాణం పనుల పురోగతి , తాగునీటి సరఫరాల పై నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్. అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బ్యారేజీల నీటిమట్టాలు ఎంత ఉన్నాయి, నీటి సరఫరా కొనసాగే పరిస్థితి , మిషన్ భగీరథ ,నీరు సరఫరా అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి



ప్రావీణ్య, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ,నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జరాసంఘం, న్యాల్కల్ మండలాలలో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తీ అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని గురుకుల సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు సరఫరాయి మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టి లో పెట్టుకొని లీకేజీలకు అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజలకు అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు పట్టణాలలో, గ్రామాలలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు వల్ల కలిగే సమస్యలను ప్రజలకు వివరించి అవసరమైన జాగ్రత్త చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,మిషన్ భగీరథ డి ఈ రఘువీర్, ,ఏ ఏ పాషా , ఈ ఈ పబ్లిక్ హెల్త్ కృష్ణ మోహన్, నీటిపారుదల అధికారులు,మున్సిపల్ ఇంజనీర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పూచ్చుకున్న అంజన్ గౌడ్.

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి -**

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి. కృషి చేస్తా కారింగుల అంజన్ గౌడ్ -**

కోదాడ : జూన్ 28 ( తెలంగాణ పత్రిక )టీయూడబ్ల్యూజే 143యూనియన్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం విధితమే.అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.అంజన్ గౌడ్ తో పాటు పుట్టా వెంకటేష్, సురేష్ నాయక్, గుండు మధు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. జర్నలిస్టుల యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.



అంజన్ గౌడ్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి ద్రోహదపడుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగలిగే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని ఏండ్లుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. పార్టీకి వారి అవసరం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఎన్.పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ. జబ్బార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, డేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు,పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యారాజ్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యదర్శిని కలిసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాద్ లోని డా. బిఆర్. అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను రాష్ట్రంలోని 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించారు.వారిలో కామారెడ్డి జిల్లా ప్రస్తుత కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఇంతకు ముందు జిల్లా కలెక్టర్ గా పని చేసిన జితేష్ వి పాటిల్ ఉన్నారు. ఈ సందర్భంగా సాధారణ విషయాలతో పాటు జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాల అమలు తీరు పై చర్చించారు. మన రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను, పథకాలను ప్రజల వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్తున్నందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 2016 గ్యాస్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.



## సాధారణ ప్రసవానికే మొగ్గు చూపాలి...



**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి.**


కోరుట్ల తెలంగాణ పత్రిక, జూన్ 28.ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పి హెచ్ సి ల వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకున్నారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు విజయలక్ష్మి సూపర్వైసర్ ధనుంజయ్, ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్.



శంషాబాద్ ప్రతినిధి జూన్ 28 తెలంగాణ పత్రిక.. ఓ వ్యక్తి ఇంటి ముందు గంజాయి మొక్కలను సాగు చేస్తుండగా పోలీసులు గుర్తించి అరెస్టు చేసిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం కోటపల్లి గ్రామంలో ఓ ఇంటి పక్కన గంజాయి మొక్క లతోపాటు కూర మొక్కలను సాగు చేస్తున్న గా సమాచారాన్ని అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## బాధితులకు ప్రమాదబీమా చెక్కు అందజేత



కామారెడ్డి ,జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తల కోర కు ప్రమాదబీమా పాలసీ కట్టడం ద్వారా ప్రమాదంలో మరణించిన వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాదవశత్తు మరణించిన బి ఆర్ ఎస్ కుటుంబానికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ టిఆర్ఎస్ పార్టీ బాద్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అదేశాల మేరకు చెక్కు ఇవ్వడం జరిగింది ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ధైర్యాన్ని కల్పించిన అనంతరం ఏందుగుల దత్తు బార్య ఏందుగుల లక్ష్మి కి చెక్కు అందజేసిన బి ఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షు లు ఈ కార్యక్తమంలో బాన్సువాడ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్,వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు హాఫీజ్ బెగ్. గెరిగంటి లక్ష్మినారాయణ, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్మన్ నాయకులు ఆసీఫ్,జీషన్,ఫహీమ్, ఆనంద్ గౌడ్ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్ రెడ్డి,సాయితేజ,సతీష్,సంతోష్, జాకోరా గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి పై విమర్శలు..!

**- మంత్రి పొన్నం ను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యేకు లేదు.**

**- అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



హుస్నాబాద్, జూన్ 28 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేస్తున్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కు శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేనటువంటి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక కార్యకర్తలను నాయకులను వెంటబెట్టుకొని ప్రెస్ మీట్ ల పేరుతో ప్రజలను భయభ్రాంతులను గురిచేయడానికి విమర్శలకు దారితీస్తున్నారని అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చినప్పటినుండి హుస్నాబాద్ అభివృద్ధి ఎంత స్థాయిలో జరిగిందో మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులే చెప్తారని అన్నారు. హుస్నాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి చూసి యావత్ తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా ఉండడం కోసం రాష్ట్ర మంత్రులు, మంత్రి పొన్నం ను ప్రశంసిస్తుంటే అది సహించలేక మాజీ ఎమ్మెల్యే మతిభ్రమించిపోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకులకు అక్కు శ్రీనివాస్ హెచ్చరించారు.ఇకనైనా ఇక్కడ ఉన్నటువంటి రాజకీయ విమర్శలకు తెరదించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 9 సమ్మెపై డైరెక్టర్ పా కి సమ్మె నోటీస్ అందించిన ఐ ఎఫ్ టి యు



కొత్తగూడెం ఆర్ సి జూన్ 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా చేయుటగాను,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న,కొత్తగూడెం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సంజీవ్, కలిసి కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ పా గౌతమ్ పో ట్రు,కి యూనియన్ పరంగా సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.అనంతరం వారి ప్రసంగిస్తూ కొత్తగూడెంలో ప్రారంభం కాబోతున్న ఓసి లో మొదటిగా స్థానిక నిరుద్యోగ యువకులకే అవకాశాలు కల్పించాలని,బి రిజిస్టర్ ప్రకారం స్థానికుల్ని ఉద్యోగస్తుల్ని గుర్తించాలని,భూపాలపల్లి సెక్యూరిటీ గార్డ్స్ ని యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. అలాగే సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు బోనస్ పెంచాలని, పర్మినెంట్ కార్మికులకు ప్రాఫిట్ బెనిఫిట్స్ పెంచాలని అనేక సమస్యలపై జులై 9న సమ్మె జరుగుతుందని ఈ సమ్మెకు కార్మికులంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. పై విషయాలపై స్పందించిన డైరెక్టర్ పా ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్ సంజీవ్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



తుర్కపల్లి, జూన్ 28 (తెలంగాణ పత్రిక) గురువుల బోధనల వలనే ఉన్నత స్థాయికి చేర్చాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పల్లె స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రము) జక్కుల సుభాషిని రాజయ్య ల ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అనేకమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. ఉపాధ్యాయులే పిల్లల మార్గదర్శకులని అన్నారు. వారు చెప్పిన మాటలు విని అభివృద్ధి పదములో నడిచి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీలు చీర శ్రీశైలం, బోరెడ్డి రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు , నాయకులు దేవరుప్పల ఐలయ్య రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, దొనికెన వెంకటేష్ యాదవ్, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, సింగం వెంకటేశం, బోరెడ్డి హనుమంత రెడ్డి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల సత్యనారాయణ ,టి పి యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, శ్రీశైలం, రాధిక ,దుండిగల్ ఎంఈఓ కృష్ణ, గెజిటెడ్ హెచ్ఎంలు మంజూషారాణి ,బాలమణి, శ్రీనివాస్ ,రవీందర్ నాయక్, సత్యం, సుజాత, వివిధ సంఘాల నాయకులు మంజుల, విష్ణు, బిక్షమయ్య, మహేష్, మధుకర్, హారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ పరిధిలో రోడ్డుకు అడ్డంగా ఇంటి నిర్మాణం

**- కాలనీవాసుల మొరను పట్టించుకోని నాయకులు అధికారులు**





కామారెడ్డి, జూన్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం పక్కన గల 30 పీట్ల రోడ్డులో మల్యాల శ్రీకాంత్ అనే వ్యక్తి 30 పిట్ల రోడ్డుపైన ఇల్లు నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 ఫీట్ల రోడ్లలో అటు ఇటు సైడు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నామని,30 పిట్ల నడిరోడ్డు పైన ఇల్లు నిర్మించడం ఏంటి అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనిపైన పట్టణ టిపిఓను అడుగుతే అతనికి ప్లాట్ సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నాయని అందుకే ఇల్లు నిర్మించుకోవడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగిందని అంటున్నాడని తెలిపారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ గారికి తెలియచేయడం జరిగిందని, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అయినా కూడా మల్యాల శ్రీకాంత్ ఇల్లు నిర్మించడం ఆపడం లేదని, 30 పిట్ల రోడ్లలో ఇల్లు నిర్మించుకుంటే కాలాన్నివాసులు ఎక్కడినుండి నడవాలని, శ్రీ కాలభైరవ స్వామి వారి దేవాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే పైన విద్యుత్ తీగలు ఉన్నాయి, అలా ఉంటే పర్మిషన్ కూడా ఇవ్వద్దు కానీ, కరెంటు మీటర్కు పర్మిషన్ ఇచ్చారని, అందుకే అతను నడిరోడు పైన బోరు వేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడికి వచ్చి ఇల్లు నిర్మిస్తున్న విధానాన్ని చూసి వెంటనే నిర్మిస్తున్నటువంటి ఇల్లును నిలిపివేయాలని కోరారు. ముఖ్యంగా చెప్పాలంటే ఈ ఇంటి నిర్మాణాన్ని ఇందిరమ్మ పథకంలో అధికారులు ఓకే చేశారని, ఇందిరమ్మ పథకం కిందనే ఇల్లును నిర్మిస్తున్నారని కాలానివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే , ప్రభుత్వ సలహాదారు స్పందించి, నడిరోడ్డు పైన ఇంటిని నిర్మిస్తున్న ఇల్లును నిలిపివేయాలని కోరారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ప్రభుత్వ నిర్వహించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



మునగాల - ప్రతినిధి, జూన్ 28, (తెలంగాణ పత్రిక ) నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ల స్కీములను ప్రభుత్వం స్వాధీనం తీసుకొని ప్రభుత్వం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మునగాల మండలం మాధవరం గ్రామంలో మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీను ప్రారంభమైనప్పటికీ రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు ఇన్పుట్ సబ్సిడీ అందించడంలో పూర్తిగా పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయాలని డిమాండ్ చేశారు భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి రెవిన్యూ సదస్సులు జరిపి వచ్చిన దరఖాస్తులపై నేటికీ చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతులకు బుర్రి శ్రీరాములు ప్రిన్సిపాల్గా వ్యవహరించగా ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా జూలకంటి విజయలక్ష్మి బచ్చల కురి స్వరాజ్యం మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య స్టాలిన్ రెడ్డి వీరబోయిన వెంకన్న జూలకంటి కొండారెడ్డి బట్టు నాగయ్య వెంకటాద్రి సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు గోగిరెడ్డి వెంకటరెడ్డి, ఆరే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం

**- వికాస్ తరంగిణి జమ్మికుంట శాఖ**

హుజురాబాద్ జూన్ 28 (తెలంగాణ పత్రిక)శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిని జమ్మికుంట శాఖ వారు 6నెలల నుండి 16 సంవత్సరాల వయసు గల బాల, బాలికలకు శనివారం రోజు ఉ :7:00 గంటల నుండి 10:30 గంటల వరకు స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం లో 210 మందికి డ్రాప్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వికాస్ తరంగిని చీఫ్ కో ఆర్డినర్స్, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, దేవాలయం ప్రధానచార్యులు డీంగరి హరికృష్ణమచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జీతేందర్ గుప్తా, ట్రెజరర్ అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులు మహిళా వికాస్ తరంగిణి సభ్యులు 50మంది పాల్గొన్నారు.



# సింగరేణి సి.ఎం.ఓ.ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ:: మోదుగు జోగారావు

కొత్తగూడెం ఆర్ సి జూన్ 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం::సింగరేణి ఏరియా, ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, మెయిన్ హాస్పిటల్ లో సింగరేణి హాస్పిటల్ సి.ఎం.ఓ. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కరణ్ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు. నల్ల బంగారం వెలుగు సూర్యులు,తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులతో విరజిల్లింపజేస్తున్న సింగరేణి కార్మికులకు సేవలు చేస్తున్న, సింగరేణి హాస్పిటల్ యాజమాన్యంకు,సింగరేణి హాస్పిటల్ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపినారు.



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్- ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య**

తెలంగాణ పత్రిక,వేములపల్లి జూన్ 28:వేములపల్లి మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లకు వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య భూమి పూజ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల (పెద్ద) వెంకన్న, వేములపల్లి మండల యూత్



కాంగ్రెస్ నాయకులు మాతంగి చంటి, దైద గిరి, పగడాల వెంకన్న, గుడుగుంట్ల విజయ్, పెదమాం శ్రీధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ లో జరిగిన ప్రమాదనికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**- సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి డిమాండ్**

**- బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిబీజేపీ జిల్లా అధ్యక్షులు**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 28 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ లో నిన్న జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత కేటీపీస్,యాజమాన్యానిదే అని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈరోజు పాల్వంచ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న కేటీపీఎస్ ప్రమాదంలో మరణించిన సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం మరియు కుమారుడికి ఇంజనీరింగ్ స్థాయి ఉద్యోగం జెన్కో యాజమాన్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ యొక్క ప్రమాదానికి కారణం నిర్లక్ష్యంగా హైడ్రోజన్ సిలిండర్ నిర్వహణ, నిపుణులైన వారి పర్యవేక్షణలో చేయాల్సిన పనులని ఆర్టిజన్ కార్మికులతో చేయించడం, అదేవిధంగా కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన దగ్గర డొమెస్టిక్ సిలిండర్లను




వాడటం ఇటువంటి సంఘటనల కారణంగానే ప్రమాదం జరిగిందని,ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా జెన్కో యాజమాన్యం చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్సులు కల్లోజు నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలో 'స్థానిక'ఎన్నికల సందడి..

**- ఆశావాహుల్లో మొదలైన ఉత్సాహం**

ఎల్లారెడ్డి, జూన్28(తెలంగాణ పత్రిక)సదాశివనగర్ మండలంలో పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది.స్థానిక సమరానికిగానూ రాజకీయ వేడి రాజుకుంటున్నది.ఆశావహులు గ్రామాల్లో సర్పంచ్ సీటును కైవసం చేసుకునేందుకు కదనరంగంలోకి దిగి ఆయా పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.బీసీలకు రిజర్వేషన్లను పెంచుతారా? ఈ సారి మన ఊరు సర్పంచ్‌గిరీ ఎవరికి వస్తదో మరి?" ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న చర్చ ఇది.ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలపైనా ఇదే పరిస్థితి.ఏ గ్రామంలో చూసినా "ఎన్నికలు"తోనే సంభాషణలు మొదలవుతుండడం గమనార్హం.ఈసారి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పుపై కూడా విస్తృత చర్చ నడుస్తోంది.ఏ సామాజిక వర్గానికి అవకాశం దక్కుతుందనే దానిపై బేరీజు వేస్తున్నారు.మండల,గ్రామ స్థాయికి సంబంధించిన సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ విషయంలోనూ రిజర్వేషన్లను ఎలా ఖరారు చేయనున్నారోనని మాట్లాడుకుంటున్నారు.పట్టణం నుంచి గ్రామాల్లో వెళ్లేవారు ఇదే అంశంపై చర్చిస్తున్నారు.కాగా,అధికార,ప్రతిపక్ష పార్టీల ద్వితీయ




శ్రేణి నాయకత్వం స్థానిక ఎన్నికలపై ప్రత్యేకంగా దృష్టిసారించింది.గ్రామ,మండల స్థాయిలో ఎవరి రాజకీయ ప్రయత్నాలు వారు చేస్తున్నారు.పార్టీల వారీగా ఎవరి వర్గాలను బలోపేతం చేసుకుంటున్నారు.ఈ క్రమంలోనే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని పార్టీలు క్షేత్ర స్థాయిలో బలగాన్ని పెంచుకునే ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

# పంచాయతీ కార్యదర్శులకు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై శిక్షణ

మంచిర్యాల , తెలంగాణ పత్రిక, (జిల్లా స్టాఫర్ ) జూన్ 28 : ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ, డా? మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు-గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంచిర్యాల శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు 2 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు తెలిపారు. మెరుగైన స్థానిక పాలన కోసం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకత, గ్రామసభ బలోపేతం, మహిళా-స్నేహ పూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత, బాలల సంరక్షణకు సంబంధిత ముఖ్యమై చట్టాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2 రోజుల శిక్షణలో సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, మహిళా గ్రామసభలు,



మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవలసిన చర్యలు వంటి పలు అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రీసోర్స్ పర్సన్స్ ఎండి. అజ్మత్ అలీ, వి.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, ఎస్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సాధికారత సాధించాలి!

ఎల్లారెడ్డి, జూన్28(తెలంగాణ పత్రిక): మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాకారమవుతుందని ఇన్స్ ఫైర్ సోసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు రవళి అన్నారు.శనివారం సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాలలో మహిళా సాధికరిత అంశంపై కార్యశాల నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..స్త్రీలు ఆర్థికంగా బలపడితే కుటుంబం శక్తివంతమవుతుందని అన్నారు.ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఇంటిని చక్కబెడుతున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.మహిళలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి మహిళా సాధికారత సాధించాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ..మహిళా




సాధికారతతోనే సమాజం అభ్యున్నతి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం

బోయినపల్లి జూన్ 28 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల బోయినపల్లి మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం లో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వంద శాతం ఫలితం సాధించినందుకు చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు కే. రామారావు, ఉపాధ్యాయులను అధికశాతం మార్కులు సాధించిన విద్యార్థులనుజ్ఞప్తిక మెడల్స్ తో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం వల్లనే నూటికి నూరుపాళు ు ఫలితం సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భావి జీవితం ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామరాజు సతీమణి లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు డి శ్రీహరి, పాఠశాల గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు కే రామారావు, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,వి.చంద్రం,ఏం, ఎం శ్రీనివాస్, ఆర్. జీవన్ సాయి, వి. గంగ, జె. విజయ మరియు విద్యాభిమని ద్వితీయ చంద్ విద్యాభిమానులు పాల్గొన్నారు.

# నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించండి

**- ఆర్టీసీ సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు, విద్యార్థి నాయకులు**

కేశంపేట, జూన్ 28 (తెలంగాణ పత్రిక):కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం వారు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషను కలిసిన అనంతరం, సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం నిర్దవెల్లి, శ్యామ్ రావు తండా ప్రాంతాలకు బస్సు రాకపోవడం వల్ల విద్యార్థులు, ప్రజలు లేమామిడి వరకు మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా షాద్‌నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కాలినడకనే ఆధారపడాల్సి వస్తోందని, వర్షాకాలంలో ఈ ఇబ్బందులు మరింత తీవ్రంగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఉదయం 8:00 గంటలకు నిర్దవెల్లి నుంచి, సాయంత్రం 4:00 గంటలకు షాద్‌నగర్ నుంచి



బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి షాద్‌నగర్ బస్ డిపో ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.వినతిపత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండి. ఆమేర్, శ్రీశైలం, ఖాజా పాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు. నాయకులు కూడా ఈ వినతిలో భాగమయ్యారు.

# జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

**- సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు.**

తెలంగాణ పత్రిక జూన్ 28 ఖమ్మం స్టాపర్/ వైరా: జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాటిలింగ్ హమాలీ కార్మికులు బాటిలింగ్ డిఎం నారాయణ రావుకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీలు ఎస్.డబ్ల్యూ.సి మేనేజర్ సంధ్యకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాడిని రద్దు చేసే నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి వాటిని అమలు చేయడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తుందని, అలాగే 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చుటకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అసంఘటిత, కాంట్రాక్టు, స్కీం వర్కర్లు అందరికీ పెన్షన్, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు,



ఉద్యోగ భద్రత కల్పించాలని, హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మల్లు పట్టయ్య, రవి, సైదులు, కృష్ణ, అప్పారావు, కిరణ్, నాగేశ్వరరావు, మధుకర్, బండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రామకృష్ణ, ఆదాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.